అన్నమయ్య గొప్ప సామాజికవేత్త : భూమన సుబ్రహ్మణ్యం రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : భగవంతుని దృష్టిలో మనుషులందరూ సమానమేనని తన సంకీర్తనల ద్వారా చాటి చెప్పిన శ్రీ తాళ్లపాక అన్నమయ్య గొప్ప సామాజికవేత్త అని శ్వేత మాజీ సంచాలకులు శ్రీ భూమన సుబ్రహ్మణ్యంరెడ్డి (భూమన్)చెప్పారు. తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో జరుగుతున్న శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల 615వ జయంతి ఉత్సవాలు ఆదివారం రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సాహితీ సదస్సుకు అధ్యక్షత వహించిన శ్రీ భూమన్ "అన్నమయ్య - సామాజికత" అనే అంశంపై ఉపన్యసించారు. 600 సంవత్సరాల క్రితం అప్పటి సామాజిక పరిస్థితులకు వ్యతిరేకంగా అన్నమయ్య గళం విప్పారని చెప్పారు. పలు సంకీర్తనల్లో ఆనాటి గ్రామీణ పరిస్థితులు, పాడి పంటలు, సాగునీరు, కుటుంబ సంబంధాలు తదితర అంశాలను తెలియజేశారని అన్నారు. మహిళలకు సమాన అవకాశాలు ఉండాలని నొక్కి చెప్పారని తెలిపారు. అత్యంత సంస్కారవంతంగా శృంగార సంకీర్తనలు రచించి భక్తి భావాన్ని వ్యాప్తి చేశారని తెలియజేశారు. తాను శ్వేత డైరెక్టర్ గా పనిచేసిన కాలంలో అన్నమయ్య స్ఫూర్తితోనే శ్వేతలో గిరిజన, దళిత, మత్స్యకార ఇతర వెనుకబడిన వర్గాల వారికి అర్చక శిక్షణ ప్రారంభించామని గుర్తు చేశారు. అన్ని మతాలవారు శ్రీ వేంకటేశ్వర స్వామివారిని కొలిచారని తెలిపారు . అన్యమతాలకు చెందిన ప్రభువులు, రాజులు తిరుమల సందర్శించినప్పుడు స్వామివారికి సమర్పించిన కానుకలను తిరుమల కొండపై ఇప్పటికీ చూడవచ్చన్నారు.అనంతరం బెంగళూరుకు చెందిన ఆచార్య జివిఎస్ మోహన్ "అన్నమయ్య - పురందరదాసులు" అనే అంశంపై ఉపన్యసించారు . ఇద్దరి సంకీర్తనలు జానపద శైలిలో, సామాన్య ప్రజలకు అర్థమయ్యేలా ఉంటాయని తెలియజేశారు. విజయవాడకు చెందిన డా. రాజ్యలక్ష్మి "అన్నమయ్య - దివ్య ప్రబంధములు" అనే అంశంపై ఉపన్యసించారు . ఆళ్వార్లు దివ్య ప్రబంధంలో అందించిన అంశాలన్నింటినీ అన్నమయ్య తన సంకీర్తనల్లో ప్రతిబింబించారని వివరించారు.సాయంత్రం 6 గంటలకు తిరుపతికి చెందిన శ్రీ జి.నాగేశ్వర నాయుడు బృందం సంగీత సభ, రాత్రి 7 గంటలకు తిరుపతికి చెందిన శ్రీమతి జ్యోత్స్న బృందం హరికథా గానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు డాక్టర్ ఆకెళ్ల విభీషణ శర్మ, తుడ కార్యదర్శి శ్రీమతి లక్ష్మి ఇతర అధికారులు, కళాకారులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

బెంగళూరు శ్రీవారి ఆలయంలో పుష్కరిణి, కళ్యాణకట్టను ప్రారంభించిన టీటీడీ ఛైర్మన్

విశాలాంధ్ర - తిరుపతి : బెంగళూరు నగరంలోని వయ్యాలికావల్ లో గల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో నిర్మించిన స్వామివారి పుష్కరిణి, కల్యాణకట్టను ఆదివారం టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ వైవి.సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ రూ.7 లక్షల వ్యయంతో ఇక్కడ పుష్కరిణి నిర్మించామని, తిరుమలకు రాలేని భక్తులు ఇక్కడ తలనీలాలు సమర్పించి, స్వామివారి పుష్కరిణలో స్నానం చేసేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్కరిణిని ప్రారంభించారు. అదేవిధంగా కల్యాణకట్ట, ప్రసాదాల విక్రయ కేంద్రం, టీటీడీ ఉత్పత్తుల విక్రయ కేంద్రం, టీటీడీ సేవా టికెట్ల కౌంటర్ ను ఛైర్మన్ ప్రారంభించారు. ఇక్కడి టీటీడీ కళ్యాణ మండపంలో జరుగుతున్న శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్ స్టూడియో పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో బెంగళూరు స్థానిక సలహా మండలి అధ్యక్షులు శ్రీ సంపత్ రవి నారాయణన్, ఉపాధ్యక్షులు శ్రీ రాధాకృష్ణ అడిగ, కార్యదర్శి శ్రీ భక్తవత్సల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి ఇంట సంబరాలు

విశాలాంధ్ర - నాయుడుపేట : రాష్ట్రవ్యాప్తంగా శనివారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి మనుమరాలు తంబిరెడ్డి సాన్వి రెడ్డి అత్యుత్తమ ఫలితాలు సాధించి ప్రతిభ కనబరచారు. నెల్లూరు నగరంలోని రమేష్ రెడ్డి నగర్ నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో చదువుతున్న తంబిరెడ్డి సురేష్ రెడ్డి, ఉమ దంపతుల కుమార్తె సాన్విరెడ్డి పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 600 కు గాను 590 మార్కులు సాధించి హైస్కూల్ ప్రథమ స్థానం దక్కించుకున్నారు. ఉన్నత విద్యావంతులైనటువంటి సురేష్ రెడ్డి, ఉమ దంపతులు సాన్విరెడ్డి విద్యాభ్యాసంపై ప్రత్యేక శ్రద్ధ కనబరచడంతో ఇంతటి అత్యున్నత ఫలితాలు లభించాయని జనార్దన్ రెడ్డి అన్నారు. శాన్విరెడ్డి తల్లి ఉమ నెల్లూరుజిల్లా వాణిజ్య విభాగం నందు, అసిస్టెంట్ సేల్స్ కమర్షియల్ టాక్స్ అధికారినిగా సేవలందిస్తూ ఉన్నారు. సూళ్లూరుపేట శాసనసభ్యులు సంజీవయ్య సాన్విరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఆమె పై చదువులలో మరింత మెరుగైన ప్రతిభ కనబరిచి కుటుంబానికి మంచి పేరు తీసుకుని రావాలని ఆయన ఆకాంక్షించారు. జనార్ధన్ రెడ్డి సన్నిహితులు ఆయన ఇంటి వద్దకు చేరుకుని సాన్విరెడ్డికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ఇంట పండుగ వాతావరణం ఏర్పడింది. నారాయణ విద్యాసంస్థల జిఎం విజయ భాస్కర్ రెడ్డి 590 మార్కులు సాధించిన తంబిరెడ్డి సాన్విరెడ్డికి పుష్ప గుచ్ఛం అందజేసి అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఏజీఎం రమణారెడ్డి, ప్రిన్సిపాల్ కీర్తి, వైస్ ప్రిన్సిపాల్ మోహన్,డీన్ యుగంధర్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హైవేలో రైతులు కోల్పోయిన భూములను పరిశీలించిన నాయకులు

విశాలాంధ్ర-గంగాధరనెల్లూరు : చిత్తూరు-తచ్చూరు నేషనల్ హైవే లో భూములు కోల్పోయి రైతులకు ఇవ్వాల్సిన నష్ట పరిహారం ఇవ్వకుండా రెవెన్యూ అధికారులు మీనవేషాలు వేయడం సరైనది కాదని ఆదివారం గంగాధర నెల్లూరు మండలంలో జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలించిన సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరు తచ్చూరు నేషనల్ హైవే పరిధిలో జిల్లాలో 8 మండలాల్లో భూములు సేకరణ చేశారని అయితే 2013 భూ సేకరణ చట్ట ప్రకారం రైతులకు నష్టపరహారం చెల్లించడంలో అధికారుల నిర్లక్ష్యం వహించారని అన్నారు. కొంతమందికి అరకొర చెల్లించినప్పటికీ ఇంకా అనేకమందికి నష్టపరిహారం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. రైతులు ఆఫీసులు చుట్టూ తిరుగుతున్న అధికారులు ఏమాత్రం పట్టించుకున్న పరిస్థితి లేదన్నారు. ఇక్కడికి అక్కడికి వెళ్ళండి అని తిప్పించుకుంటున్నారు. తప్ప రైతులకు నష్టపరిహారం మాత్రం రావడం లేదన్నారు. ఈ హైవే కి సంబంధించి సమాచారం కోసం నేషనల్ హైవే ఆఫీసులో అడిగిన అక్కడ ఉన్న సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. బి.ఎస్.రెడ్డి కాలనీలో ఉన్న ఆఫీస్ లో మాత్రం అధికారులు ఎప్పుడూ అందుబాటులో ఉండరు. ఆర్డీవో గారు చెప్పిన సమాచారం ఇవ్వకుండా సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని ఉన్నతాధికారులు సమావేశాలు పెట్టిన సందర్భంగా చెప్తున్న తర్వాత పట్టించుకున్న పరిస్థితి లేదని ఆరోపించారు.ఇప్పటికైనా నేషనల్ హైవే లో భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని లేనిపక్షంలో రైతులతో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

వృద్ధులకు నిత్యావసర వస్తువులు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని డిఎస్ఆర్ కమ్యూనిటీ హాల్ లో ఆదివారం సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దివ్యాంగులకు నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు ధనంజయ రెడ్డి మాట్లాడుతూ సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతినెల మొదటి ఆదివారం గుర్తించిన పేదలైన వారికి నిత్యవసర సరుకులు సిద్ధారెడ్డి జనార్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులు సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి, కృష్ణారెడ్డి, రాఘవరెడ్డి, బండి శ్రీనివాస్ రెడ్డి, ప్రభేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని కరుణాల వీధిలో ఉన్న శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం స్వామి అమ్మవార్లకు విశేషాలంకరణ ఏర్పాటు చేసి రథోత్సవ పట్టణ పురవధుల్లో సాగింది భక్తులు స్వామివారి నామస్మరణ చేస్తూ మొక్కులు చెల్లించుకొని రథోత్సవంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఆధ్యాత్మికంగా తిరుపతి ముందుకెలుతున్నది : ఎమ్మెల్యే భూమన

కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతీ చేతుల మీదుగా రెండు రహదారులు ప్రారంభం

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి నగరం ఇటు ఆధ్యాత్మికంగా అటు అభివృద్ధిగా ముందుకెలుతున్నదని తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి అన్నారు. తిరుపతి రేణిగుంట రోడ్డులో ఆదివారం రెండు మాస్టర్ ప్లాన్ రోడ్లను కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతీ స్వామి వారి చేతుల మీదుగా తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి ముఖ్య అతిథిగా, తిరుపతి ఎం.పి.మద్దెల గురుమూర్తి, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్ రెడ్డి, ముద్రనారాయణ, ఎం.ఎల్.సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యంలు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక నగరం తిరునగరి అభివృద్ధి పథంలో దూసుకెలుతున్నదన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో, ఆయన ఇస్తున్న పూర్తి సహకారంతో తిరుపతిలో 14 కొత్త రహదారులను తిరుపతి నిర్మించుకుంటున్నదని, నిర్మించుకోవడమే కాకుండా ఆ రహదారులకు దివ్య పురుషుల, మహానుభావుల నామాలను నూతన రహదారులకు పెట్టాలని తిరుపతి నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయించడం అభినందించదగ్గ విషయమన్నారు. వెంకటేశ్వర స్వామి ఆలయానికి భోగ శ్రీనివాసమూర్తి విగ్రహాన్ని బహుకరించి, బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టిన పల్లవరాణి సామవాయి పేరుతో ఒక రహదారికి ఇటీవలే నామకరణం చేయడం జరిగిందన్నారు. ఈరోజు నడిచే దేవుడిగా, కనపడి కోర్కెలు తీర్చినటువంటి యుగపురుషుడుగా భాసిల్లినటువంటి కంచి పూర్వ పీఠాధిపతి పరమాచార్య చంద్రశేఖరేంద్ర సరస్వతుల వారి పేరు మీదగా 80 అడుగుల నూతన మార్గాన్ని, అలాగే వెంకటేశ్వరస్వామి ఆలయానికి మొట్ట మొదటి మండపాన్ని నిర్మించిన తొండైమాన్ చక్రవర్తి పేరు మీదుగా మరో మార్గాన్ని సాక్షాత్తు జగత్ గురువులైన కంచి కామకోటి పీఠాధిపతులు విజయేంద్ర సరస్వతుల వారి అమృత హస్తాలతో ప్రారంభించడం జరిగిందన్నారు. తిరుపతిలో ఒక వైపు ధర్మం, మరొక వైపు అభివృద్ధి దిశగా నగరపాలక సంస్థ నిర్ణయాలు తీసుకుంటున్నదని, భవిషత్తులో కూడా రాబోవు నూతన రహదారులకు వేంకటేశ్వర స్వామికి సేవలందించిన మహానుభావుల పేర్లను పెట్టడం జరుగుతుందన్నారు. కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతీ స్వామి వారు మాట్లాడుతూ తిరుపతి నగరంలోని రహదారులకు మహానుభావుల పేర్లను పెట్టడం సంతోషించదగ్గ విషయమన్నారు. తమ గురువులైన పూర్వ కంచి కామకోటి పీఠాధిపతులైన చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామి వారి పేరుతో ఏర్పాటు చేసిన రహదారిని తాను ప్రారంభించడం అదృష్టమని, ఈ అవకాశాన్ని తనకు కల్పించిన భూమనకు ప్రత్యేక అభినందనలన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరితలు మాట్లాడుతూ 640 లక్షలతో పరమాచార్య చంద్రశేఖరేంద్ర సరస్వతీ మార్గాన్ని, అదేవిధంగా 285 లక్షలతో తొండమాన్ చక్రవర్తి మార్గాన్ని నేడు ప్రారంభించడం జరిగిందని, త్వరలో మరిన్ని కొత్త రహదారులు తీసుకురావడం జరుగుతుందన్నారు. డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ ఏ ఊరైన అభివృద్ధి చెందాలంటె సరైన రహదారులు వుండాలనే లక్ష్యంతో తామంత పనిచేస్తు నూతన మాస్టర్ ప్లాన్ రోడ్లను ప్రజాభివృద్ధికై తీసుకొస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ డివిజన్ కార్పొరేటర్ ఉమాఅజయ్, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె.బాబు, నరసింహాచారి, కార్పొరేటర్లు అమరనాథ్ రెడ్డి, నరేంద్ర, ఆంజినేయులు, శేఖర్ రెడ్డి, హనుమంత్ నాయక్, మోహన్ కృష్ణ, తిరుత్తణి శైలజ, దూదికుమారి, కోటేశ్వరమ్మ, ఆదిలక్ష్మి, కో.ఆప్షన్ సభ్యులు ఇమామ్ షాహేబ్, రుద్రరాజు శ్రీదేవి, అదనపు కమిషనర్ సునీత, ఎస్.ఈ మోహన్, డిసి చంద్రమౌళీశ్వర్ రెడ్డి, ఎం.ఈ వెంకట్రామిరెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికృష్ణ, డి.ఈ విజయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

మండుటెండల్లో ఉపాధి కూలీలు -సేద దీరేందుకు చెట్ల నీడనే దిక్కు

పని ప్రదేశంలో కానరాని...మౌలిక వసతులు

గ్రామపంచాయితీలు: 24 -జాబ్‌కార్డులు: 11.864 -కూలీల సంఖ్య: 20.901 -పని చేసే గ్రూపులు: 3.669

విశాలాంధ్ర - బాలాయపల్లి :గ్రామాల్లో వలసలు తగ్గించి సొంత.స్థానికంగా పని కల్పించాలనే లక్ష్యంతో గతంలో కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనులు అసౌకర్యాల మధ్య కొనసాగుతు న్నాయి. పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలనే ఆదేశాలు ఉన్నప్పటికీ ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఉపాధి కూలీలు నానా ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. పూట గడవాలంటే ఉపాధి పనులకు వెళ్లక తప్పని కూలీలు అసౌకర్యాల లేమితో ఎండలో నానా ఇబ్బందులు పడుతూ ఉపాధి పనులు చేస్తున్నారు. ఉపాధిహామీ పథకం ద్వారా ప్రస్తుతం గ్రామాలకు దూరంగా ఉన్న చెరువుల్లో గుంతలు, పూడిక తీసే పనులు కొనసాగుతున్నాయి. ఎర్రటి ఎండలో కష్టపడి చెమటోడ్చి పని చేసిన వారికి కాసేపు సేద తీరడానికి సైతం అందుబాటులో నీడలేని దుస్థితి నెలకొంది.పని ప్రదేశంలో వసతులు కరువు వేసవికాలం కావడంతో ఎండలు దంచికొడుతుండటంతో ఉపాధి కూలీలు పని చేసే ప్రదేశంలో మౌలిక వసతులు కరువయ్యాయి. భానుడు భగభగ మండుతుండటంతో కూలీలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పనులు చేసుకోవాల్సి వస్తోంది. ఉపాధిహామీ చట్టం ప్రకారం పని ప్రదేశంలో నీడ, మంచి నీరు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉండాలని నిబంధనలు ఉన్నప్పటికీ అవి ఏమి కానరావడం లేదు. పని చేస్తున్న సమయంలో గాయాలైతే ప్రథమ చికిత్స అందించడానికి ఫస్ట్ ఎయిడ్ కిట్లు సైతం పని ప్రదేశంలో ఉండటం లేదు. నాలుగేళ్ల నుంచి ప్రభుత్వం ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను సరఫరా చేయడమే మానేసింది. కనీసం తాగునీరు లేకపోవడంతో కూలీలు తమ వెంట నీళ్ల బాటిళ్లు తెచ్చుకోవాల్సిన రిస్థితి నెలకొంటుంది. అంతేకాకుండా గ్రామం నుంచి ఎక్కడో దూరంలో ఉన్న ప్రాంతంలో ఉపాధి పనులను గుర్తించి చేయిస్తుండటంతో కూలీలు ప్రతిరోజూ 3 నుంచి 5 కిలో మీటర్ల మేర నడిచి వెళ్తున్నారు.నీడ లేక తిప్పలు..వేసవి కాలం కావడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉష్ణోగ్రత క్రమంగా పెరుగుతోంది. ఎండవేడిలో గంటల తరబడి పనులు చేస్తున్న కూలీలు అలసటకు గురై కొంత సమయం సేద తీరుదామనుకున్నా పని ప్రదేశంలో నీడ ఉండటం లేదు. పని ప్రదేశంలో నీడ కోసం టెంట్లు వేయాల్సి ఉండగా గత కొన్నేళ్లుగా అధికారులు ఆ మాటే మర్చిపో యారు. ఉమ్మడి జిల్లాలకు ఏడేళ్ల క్రితం టెంట్లను సరఫరా చేసిన ప్రభుత్వం ఇప్పటి వరకు తిరిగి టెంట్లు అందజేసిన దాఖలాలు లేవు. గతంలో ఇచ్చిన టెంట్లు ఎప్పుడో చిరిగి పోయాయని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సౌకర్యాలు ఎక్కడా మండలంలో ఉపాధి హామీ పథకం రోజుకు 3.669 మంది కూలీ పనులు చేస్తున్నారు. అయితే గుక్కెడు నీళ్లు ఉండడంలేదు.ఇక పని చేస్తున్న సమయంలో మజ్జిగ ఫ్యాకిట్లు పంపిణీ చేయాల్సి ఉండగా ఎవరికి పంపిణీ చేసిన దాఖలాలు లేవు.ఇక చంటి బిడ్డలు ఉయ్యాల కట్టుకునేందుకు ఉండాలి.అయా ఉండాలి అయితే మండలంలో ఎక్కడ వసతులు కల్పించే దాఖలాలు లేవు.రోజు రోజుకు ఎండలు పెరిగే అవకాశం ఉండడంతో కూలీలు ఆందోళన చెందుతున్నారు.ఏ గ్రామంలో చూసినా ఉపాధి పనుల వద్ద సౌకర్యాలు ఉండటం లేదు. దీంతో మండుటెండల్లోనే పనులు చేయటంతో వేతన దారులు అస్వస్థతకు గురవుతున్నారు. పనుల వద్ద టెంట్లు, తాగునీరు, ప్రథమ చికిత్స కిట్లు వంటివి ఏర్పాటు చేస్తామని అధికారులు చెబుతున్నారు. కానీ అవి క్షేత్ర స్థాయిలో అపరిస్థితి కనిపించడం లేదు. 2017లో అప్పటి ప్రభుత్వాలు ఉపాధి హామీ పనుల వద్ద టెంట్లు, తాగునీరు, ప్రథమ చికిత్స బాక్సులు పంపిణీ చేశాయి. ప్రస్తుతం ఆ టెంట్లు పూర్తిగా చిరిగిపోవటంతో ఎక్కడా కాన రావడం లేదు. తాగునీటి విషయానికొస్తే గతంలో వేతనదారులు వాటర్ బాటిల్స్‌తో నీరు తెచ్చుకుంటే వేసవికి అదనంగా కూలితో పాటుగా తాగునీటి కోసం డబ్బులు పడేవి. కానీ ప్రస్తుత పరిస్థితి లేదు. తాగునీరు తెచ్చేందుకు ప్రత్యేకంగా కూలీని కేటాయంచడం లేదు.మండుతున్న ఎండలు :మండలంలో ప్రతి రోజు 37 డిగ్రీలకు పైబడి ఎండలు మండుతున్నాయి. రానున్న రోజుల్లో ఈ ఎండలు 40 నుంచి 45 డిగ్రీల వరకు వెళ్లే పరిస్థితి ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. అటువంటి సమయంలో సౌకర్యాలు లేకుండా ఉపాధి పనులు చేయడం చాలా కష్టమని కూలీలు వాపోతున్నారు. అధికారులు స్పందించి ప పనిచేసే చోట సౌకర్యాలు కల్పించాలని వేతన దారులు కోరుతున్నారు.ఉపాధి పనుల వద్ద టెంట్లు కనీసం నీడ ఉండటం లేదు. ప్రతి రోజూ ఎండలు మండిపోతున్నాయి. పనులు చేశాక సేద తీరేందుకు నీడ లేక మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.ఇక తాగేందుకు నీళ్లు ఉండడం లేదు. మజ్జిగ ఇచ్చే పరిస్థితి లేదు.కూలీలకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం..ఎంపీడీఓ :ఉపాధి పనులకు వస్తున్న కూలీలకు ఇబ్బందులు కలగకుండా చూస్తున్నాం. ప్రభుత్వం నుంచి టెంట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు రావడం లేదు. ఇతరత్రా అవసరాలకు ఇటీవల ఉన్నతాధికారుల ఆదేశాలతో ప్రతిపాదనలు పంపించాం.స్వరూప రాణి ఏంపీడీఓ,బాలాయపల్లి

అంగన్వాడీ పోస్టులను అమ్మకానికి పెట్టిన అధికార పార్టీ నేతలు, అధికారులు

సిపిఐ కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్వాడి పోస్టులను అధికారులు, అధికార పార్టీ నేతలు కలిసి అమ్మకానికి పెట్టారని తక్షణం రీ నోటిఫికేషన్ ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఖాళీగా ఉన్న 12 అంగన్వాడీ కార్యకర్తలు, 40 ఆయా, 4 మినీ అంగన్వాడి పోస్టుల భర్తీ కోసం ఏప్రిల్ 23న జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ నోటిఫికేషన్ జారీ చేసి, మే 3వ తేదీ దరఖాస్తుకు చివరి గడువు విధించి 9న ఇంటర్వ్యూలు నిర్వహించబోతున్నట్లు నోటిఫికేషన్ లో పేర్కొన్నారు అన్నారు. విద్యార్హతతో పాటు ఇంటర్వ్యూ మార్కును కలిపి మొత్తం 100 మార్కులకు గాను విద్యార్హతకు 50 మార్కులు, వితంతువులకు 5 మార్కులు, ఇద్దరు చిన్న పిల్లలు కలవారికి 5 మార్కులు, అనాధలకు 10 మార్కులు, మిగిలిన 30 మార్కులను ఇంటర్వ్యూ చేసే అధికారులు నిర్ణయిస్తారన్నారు. స్థానిక ఎమ్మెల్యే చైర్మన్ గాను, ఆర్డిఓ కన్వీనర్ వ్యవహరిస్తారన్నారు. అయితే ఇప్పటికే అధికార పార్టీ నేతలు దరఖాస్తుదారుల నుండి అంగన్వాడీ కార్యకర్తకు ఐదు లక్షలు, ఆయా పోస్టుకు రెండు లక్షలు వసూలు చేశారన్నారు. అధికార పార్టీ నేతలు ఎంపిక చేయబడిన జాబితాను ఇప్పటికే సిద్ధం చేశారన్నారు. 9న జరిగే ఇంటర్వ్యూ కేవలం మొక్కుబడిగా జరిపి అర్హుల నోట్లో మట్టి కొట్టే ప్రయత్నం జరుగుతోందన్నారు. వ్యవహారంలో లక్షలు చేతులు మారాయని నోటిఫికేషన్ రద్దుచేసి రీనాటిఫికేషన్ ఇవ్వాలని, అధికారులు నిర్వహించే ఇంటర్వ్యూ మార్కులు పూర్తిగా రద్దుచేసి పదవ తరగతి మార్కుల ఆధారంగా, అదనపు అర్హతల ఆధారంగా ఎంపిక చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఒకవైపు ఉద్యోగ క్యాలెండర్ కు తిలోదకాలు ఇచ్చి, ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయకుండా కాలయాపన చేస్తూ అరకొరగా చిన్నపాటి ఉద్యోగాలకు కూడా అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఉద్యోగాలను అమ్ముకొని సొమ్ము చేసుకుని నేతల కొమ్ము కాస్తున్నారని వారు తీవ్రంగా విమర్శించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి కేసి బాదుల్లా, డిహెచ్ పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.మునయ్య, ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి షరీఫ్, ఏఐవైఎఫ్ నగర కన్వీనర్ ఎస్‌కె మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నిత్య కళ్యాణమూర్తులకు బ్రహ్మోత్సవాలు ముగింపు

విశాలాంధ్ర - కమలాపురం : ఈనెల మూడో తేదీ నుంచి ఏడో తేదీ వరకు మండల పరిధిలోని రామాపురం పుణ్యక్షేత్రంలో ఐదు రోజులపాటు దేవతామూర్తులు శ్రీ మహాలక్ష్మి సమేత మోక్ష నారాయణ స్వామి శ్రీ వల్లి దేవసేన దికందర షణ్ముఖ సుబ్రమణ్య స్వామి సంజీవిని మాలిక సహిత వీరాంజనేయ స్వాములు వాస్తవాలు అంగరంగ వైభవంగా ఆలయ నిత్య సేవకుడు కాశిభట్ల సాయినాథ్ శర్మ ఆలయ పుణ్యభూమి ఛారిటబుల్ ట్రస్టు సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండపారాధన దేవత మూర్తులు హెూమాలు మహారథి కుంభాభిషేకం చక్రస్థానాలు మహా మంగళ హారతులు దేవత మూర్తులకు వేద పండితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ బ్రహ్మోత్సవాలు సందర్భంగా న్యూ క్యాటగిరి వృషభ రాజులచే బండలాగుడు పోటీలు ఆలయ నిత్య సేవకుడు తెలుగుదేశం మాజీ రాష్ట్ర కార్యదర్శి సాయినాథ్ శర్మ ప్రారంభించారు. ప్రథమ బహుమతిగా రూ.50 వేలు, ద్వితీయ బహుమతిగా రూ. 40 వేలు, తృతీయ బహుమతిగా రూ.30 వేలు, నాలుగవ బహుమతిగా రూ. 20000, ఐదవ బహుమతిగారూ. 10 వేలు, ఆరో బహుమతిగా రూ.5000లు, ఎడ్ల యజమానులకు నగదు బహుమతితో పాటు ఆటో రివర్స్ పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు. అంతకుముందే ఆలయ నిత్య సేవకుడు సాయినాథ్ శర్మ ఆలయ పుణ్యభూమి సభ్యులు ఆధ్వర్యంలో ఆలయంలోని దేవత మూర్తులను నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు జి. వీరశివారెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయిపల్లి మల్లికార్జున్ రెడ్డి, కమలాపురం శాసనసభ్యుడు పి రవిరెడ్డి ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు సాంప్రదాయ బద్ధంగా వేద పండితులు స్వాగతం పలికారు. స్థానిక నాయకులు పలువురు అధికారులు దేవతను దర్శించుకుని కాయకపురం సమర్పించారు. జబర్దస్త్ శ్రీదేవి డ్రామా కంపెనీ కళాకారుల అద్భుతమైన ఆనందకరమైన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

జగన్ తీరుతోనే అమరరాజా పరిశ్రమ దూరం

-టీడీపీ మహిళా నేత చక్రాల ఉష

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీరుతోనే అమరరాజా పరిశ్రమ తెలంగాణకు తరలి పోయిందని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు తెలుగు మహిళ అధ్యక్షురాలు చక్రాల ఉష ఆరోపించారు. ఈ మేరకు ఆమె ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అమరరాజా పరిశ్రమ తెలంగాణకు తరలి పోవడం వలన మన రాష్ట్రంలో కొన్ని వేల మంది ఉపాధి కోల్పోయారన్నారు. వైసీపీ నేతల వేధింపుల వలన రాష్ట్రం నుంచి పరిశ్రమలు పారిపోతున్నాయని ఆమె ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీకి ఎవరైనా అనుకూలంగా మాట్లాడితే ముఖ్యమంత్రి జగన్ సహించలేక పోతున్నారన్నారు. పరిశ్రమలను తరిమేసి నిరుద్యోగం పెంచుతున్న జగన్ సర్కారుకు బుద్ధి చెప్పాలని చక్రాల ఉష కోరారు.

విద్యార్థులకు అభినందన సభ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం పదో తరగతి పరీక్ష ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో రాణించిన విద్యార్థులకు అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. విద్యార్థులను శాలువా పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు బండి ధనంజయ రెడ్డి సెక్రటరీ జీ.చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులు శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, డీన్ కే. శ్రీ హరిబాబు, వాకాటి రామ్మోహన్ రావు, ప్రజేంద్ర రెడ్డి,ప్రభాకర్, వెంకటకృష్ణయ్య కుమార్ నాయుడు, నాగరాజు, తూపిలి యశ్వంత్, సతీష్, విద్యార్థుల తల్లదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర-పలమనేరు :చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నైనారు మధుబాల ఆదేశాల మేరకు స్థానిక శాఖ గ్రంథాలయం పలమనేరు నందు వేసవి శిక్షణ శిబిరం మే 8 నుండి జూన్ 11 వరకు విద్యార్థులకు ప్రారంభమవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కథలు వినుట పుస్తక పఠనం పుస్తక సమీక్ష చిత్రలేఖనం పేపర్ ఆర్ట్స్ థియేటర్ ఆర్ట్స్ మొదలైనవి ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు జరుగుతాయని తెలిపారు.ఈ శిబిరానికి సంబంధించి స్థానిక గ్రంథాల అధికారి ఆదివారం గోడపత్రికలు మరియు కరపత్రాలను పంచడం జరిగిందని గ్రంథాల అధికారి హేమ కుమార్ ప్రకటనలు తెలిపారు.

మహాభారత యజ్ఞం ప్రారంభం

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: పులి చెర్ల మండలం యలక బైలు కురవపల్లెలో ఆదివారం మహాభారత యజ్ఞం ప్రారంభించారు. ఉదయం ధ్వజారోహణం కార్యక్రమం నిర్వహించి పూజలు జరిపారు. మధ్యాహ్నం మదనపల్లెకు చెందిన భాగవతారని మధులత హరికథను వినిపించారు. మహాభారత యజ్ఞం మే 28వ తేదీ వరకు నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు.

కరపత్రాలు విడుదల చేసిన ఎమ్మెల్యే భూమన

విశాలాంధ్ర - తిరుపతి : 8 నుండి 11 వరకు ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో జరగబోవు వేసవి శిక్షణ శిబిరాల గోడ పత్రికలను మరియు కరపత్రాలను గౌరవ తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి గారు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నైనార్ మధుబాలతో కలిసి విడుదల చేశారు.ఆదివారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గోడపత్రిక మరియు కరపత్రాలు విడుదల అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఉచిత వేసవి విజ్ఞాన శిబిరాన్ని ప్రతి ఒక్క విద్యార్థి వినియోగించుకోవాలని తల్లితండ్రులు తమ పిల్లల్ని ఈ శిబిరానికి పంపి వారు మంచి విజ్ఞానాన్ని సముపార్జించెందుకు సహాయపడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి లావణ్య, గ్రంథాలయ అధికారులు శివప్రసాద్, ధనంజయలు గురుప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

క్రికెట్ బెట్టింగ్ కేసులో ముగ్గురు అరెస్ట్

విశాలాంధ్ర -చిత్తూరు : ఐపీఎల్ క్రికెఫ్ట్ బెట్టింగ్ కేసులో ముగ్గురు యువకులను అరెస్ట్ చేసి నట్లు చిత్తూరు టూ టౌన్ సీఐ మద్దయ్య ఆచారి తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు ఐపీఎల్ క్రికెట్ ఆన్లైన్ బెట్టింగ్ జరుగుతుందని సమాచారం రావడంతో సిఐ మద్దయ్య ఆచారి తన సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో చిత్తూరు నగరంలోని గూలింగ్స్ పేటకు చెందిన నవీన్ , కైనికట్ల వీధికి చెందిన సంతోష్ , వినాయకపురం చెందిన సాయికుమార్ లను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి పదివేల రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు సీఐ మద్దయ్య ఆచారి తెలిపారు.

విప్లవ ఝరి అగ్గిపిడుగు అల్లూరి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : బ్రిటిష్ సామ్రాజ్య వాదులపై మూడు సంవత్సరాలు ప్రత్యక్ష సాయుధ పోరాటం జరిపి తెలుగు జాతి పౌరుష ప్రతాపాలను ప్రపంచానికి చాటి చెప్పిన విప్లవ ఝరి అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజు అని బిజెపి సీనియర్ నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి గడ్డం చంగల్ రాజు కొనియాడారు. అల్లూరి సీతారామరాజు 99 వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఉదయం కోడూరు టౌన్ లోని టోల్ గేట్ సమీపంలో ఉన్న అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా చంగల్ రాజు మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన ధైర్యసాహసోపేతుడు అల్లూరి అన్నారు. అట్టి ధైర్య సాహసాలను ప్రకటించి ప్రశంసాపాత్రులగు వీరులరుదు అని జవహర్ లాల్ నెహ్రూ ప్రకటించారన్నారు. బిజెపి నాయకులు సుబ్బారావు, నాగినేని బాలసుబ్రమణ్యం, జయప్రకాష్ నారాయణ వర్మ, సాంబశివ, చలపతి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

వివాహ వేడుకలలో పాల్గొన్న ప్రసాద్‌బాబు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:ఆదివారం రాయచోటి పట్టణం అభి కన్వెన్షన్ హాల్ లొ జరిగిన ఫ్రూట్ కమిషన్ ఏజెంట్ అలీమాబాద్ వీధి వాస్తవ్యులు హాజీ షేక్ మగ్బూల్ బాషా కుమారుడు షేక్ తహీర్ బాషా గారి వివాహ వేడుకలో మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొన్నారు. నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

16 నుంచి చిత్తూరులో గంగ జాతర

విశాలాంధ్ర- చిత్తూరు: చిత్తూరు నడివీధి గంగమ్మ జాతరను ఈనెల 16వ తేదీ నుంచి నిర్వహించినట్లు దేవస్థానం ధర్మకర్త సి కె బాబు తెలిపారు. ఆదివారం చిత్తూరు పో న్నెమ్మ గుడిలో జాతరకు సంబంధించి పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా సాంప్రదాయ బద్ధంగా నిర్వహించే జాతరను ఏడాది కూడా వైభవంగా నిర్వహించినట్లు చెప్పారు. ఈ జాతర సంబంధించి తొమ్మిదో తేదీన చాటింపు కార్యక్రమాన్ని చేపట్టి, 16వ తేదీ ఉదయం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ తొలి పూజ నిర్వహించి తదుపరి అంబలి నైవేద్యం రాత్రి పూర్ణ కుంభారాధన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వివరించారు. 17వ తేదీ సాయంత్రం ఓం శక్తి భక్తుల విన్యాసాల మధ్య అమ్మవారి నిమజ్జనం ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతర సందర్భంగా చిత్తూరు బజార్ వీధిలో అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ప్రత్యేక క్యూ లైన్ తో పాటు చదువ పందిల్లు ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వేసవి నేపథ్యంలో అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు పలు సేవా సంస్థలు ఉచితంగా మజ్జిగ మంచినీళ్లు అందజేస్తున్నట్లు తెలిపారు. జాత సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారి దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రుల లగుదురని కోరుతున్నట్లు చెప్పారు. అమ్మవారి నిమజ్జనం రోజున ప్రత్యేక సంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండ సభ్యులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా పనిచేయండి.. లేదా స్వచ్ఛందంగా తొలగిపోండి: ఎంపీపీ

విశాలాంధ్ర - వి. కోట : స్వయం సహాయక సంఘాల పర్యవేక్షణ కోసం పనిచేసే సంఘమిత్రలు, వివో లీడర్లు, సిసిలు ఆ పై అధికారులు ఎవరైనా సరే పారదర్శకంగా పనిచేయాలనుకుంటేనే ఉండండి లేదా స్వచ్ఛందంగా తొలగిపోవాలని ఎంపీపీ యువరాజ్ కోరారు. స్థానిక స్త్రీ శక్తి భవనం లో ఏర్పాటు చేసిన సంఘమిత్ర ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో ఏ శాఖలో కూడా అవినీతి కి చోటు ఉండకూడదని అన్నారు. ఇటీవల ఎమ్మెల్యే స్వగ్రామం లో స్వయం సహాయక సంఘాల నిధులు కాజేశారని వచ్చిన వార్తల్లో వాస్తవాలు ఏంటో పూర్తి గా తెలియజేయనున్నట్లు తెలిపారు. 2017 నుండి 2019 సంవత్సరాల మధ్య అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ప్రారంభమైన సమస్య ఇంకా అపరిష్కృతంగా సంబంధిత అధికారుల మధ్యనే ఉందని. అయితే ఈ మధ్య కాలంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇస్తున్న ఆసరా డబ్బుల పంపిణీ వల్ల విషయం బయటకొచ్చిందని పేర్కొన్నారు. అప్పటి ప్రభుత్వం హయాంలో అక్కడ సంఘమిత్రగా పనిచేసిన ఆరిఫ్ దగ్గర సంఘాలకు చెందిన సభ్యులు బ్యాంకులో జమచే సేందుకు డబ్బులు ఇచ్చేవారని అయితే ఆరిఫ్ నుండి బ్యాంకులో జమచేయాల్సిన డబ్బులు అక్కడి సిసి చక్రపాణి తీసుకునే వాడని అలా చాలా సార్లు సంఘమిత్ర ఆరీఫ్ వద్ద నుండి డబ్బులు తీసుకునేవాడని ఆరీఫ్ తెలిపాడు. అనంతరం సిసి చక్రపాణి ఆ డబ్బులు తనకూ ఇవ్వలేదని అలాగే బ్యాంకులోనూ జమచేసేవాడుకాదని తెలిపారు. ఈ విషయమై గతంలోనే గ్రూపు సభ్యుల మధ్య అనేక సార్లు ఈ డబ్బుల విషయమై పంచాయతీలు జరిగి బ్యాంకుకు జమచేయాల్సిన నిల్వ ఉన్న డబ్బు లక్షల్లో ఉండేదని తేల్చారు. కాగా అప్పట్లోనే తెదేపా హయాం కాలం లోనే జరిగిన సంఘ సభ్యుల సమావేశాల్లో లెక్కలు చూసి బ్యాంకు కు నిల్వ ఉన్న డబ్బులు సంఘమిత్రగా ఉన్న ఆరిఫ్ చాలా వరకు తను చ్లించాల్సిన డబ్బులు చల్లించేశాడని ఆరిఫ్ తెలుపుతుండగా. అప్పట్లో బ్యాంకులో తాను జమచేస్తానని సంఘమిత్ర నుండి తీసుకున్న మిగిలిన సభ్యుల డబ్బులు సిసి చక్రపాణి స్వాహా చేసినట్లు అప్పటి సంఘమిత్ర ఆరిఫ్ సిసి ఎదుటే చెప్పాడు. ఇది ఎప్పటినుంచో ఉన్న సమస్య కాగా ఇప్పుడే ఇక్కడ ఏమో జరిగిపోయినట్లు ఈ సంఘటన ఎమ్మెల్యే స్వగ్రామం లో జరిగింది కనుక భూతద్దం లో చూపుతున్న వారు ఓపిక పట్టాలని త్వరలోనే సమగ్ర విచారణ జరిపించి నిజ నిజాలు ఏంటో తెలియజేస్తామన్నారు. అంతేకాక తప్పు చేసిన వారు ఎవరైనా సరే ఉపేక్షించే ప్రసక్తే లేదని తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి డా, తమీం ఖాన్, సిసి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంతి తహసీల్దార్ కుటుంబానికి మంత్రి పరామర్శ

విశాలాంధ్ర - కార్వేటినగరం: విశ్రాంతి తహసీల్దార్ బలరామరాజు(85) కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆధివారం ఉధయం మృతి చెందారు. సమాచారం అందుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి కార్వేటినగరంలోని వారి స్వగృహానికి చేరుకుని ఆయన మృత దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని ఓదార్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బలరామరాజు కుటుంబ సభ్యులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధికి యనలేని కృషి చేశారని తెలిపారు. అలాగే ఆయన బుద్ధిమాంధ్య స్వచ్చంద సేవా సంస్థ ఏర్పాటు చేసి సేవలు అందించారని, ద్రౌపదమ్మ ఆలయం ఆధ్యక్షుడిగా ఆలయ అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. అదే విధంగా ఎంపీపీ లతబాలాజీ,మేజర్ పంచాయతీ కార్వేటినగరం సర్పంచ్ ధనంజయవర్మ,ఉప సర్పంచ్ శేషాద్రి, మండల పార్టీ కన్వీనర్ శేఖర్రాజు, సుబ్రమణ్యస్వామి ఆలయ అధ్యక్షుడు కేశవరెడ్డి, శ్రీనివాసులు యాదవ్ పలువురు వైఎస్సార్సీపీ నాయకులు బలరామ రాజు మృత దేహంపై పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.

కల్లూరు లయన్స్ క్లబ్ కు అవార్డుల పంట

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: అంతర్జాతీ య లయన్స్ సంస్థ అవార్డుల ప్రదానోత్సవం లో కల్లూరులయన్స్ క్లబ్ కు అవార్డుల పంట పండింది. బెంగళూరు లో జరిగే అంతర్జాతీయ లయన్స్ సంస్థ అవార్డుల ప్రదానోత్సవం లో కల్లూరు లయన్స్ క్లబ్ కు, లియో క్లబ్ కు 6 అవార్డులు లభించాయి. ఉత్తమ రూరల్ క్లబ్ గా కల్లూరు క్లబ్ మొదటి స్థానాన్ని సంపాదించి అవార్డును గెలుచుకుంది. జిల్లా స్థాయి లో ఉత్తమ లియో క్లబ్ గా కల్లూరు లియో క్లబ్ కు అవార్డు లభించింది.ఉత్తమ జిల్లా క్రీడా విభాగం అధ్యక్షులుగా లయన్ మహమ్మదాలి అవార్డును గెలుచుకున్నారు.. క్రమం తప్పకుండా కార్యక్రమాలు నిర్వహించినందుకు లయన్స్ క్లబ్ మరియు లియో క్లబ్ కు ఉత్తమ ప్రోత్సాహక అవార్డు లభించింది. బెంగళూరులో ఆదివారం జరిగిన అవార్డుల ప్రధానోత్సవం లో గవర్నర్ లయన్ భక్తవత్సలం రెడ్డి అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ వినూత ప్రకాష్,రామరాజ ఆర్స్, రాజేష్ దువా ,లియో సభ్యులు హేమంత్, మణికంఠ, మోహిత్ సాయి,సత్య ప్రభాకర్,కమరలి,మహేశ్వర రెడ్డి,మనోహర్ పాల్గొన్నారు.

పది పరీక్ష ఫలితాల్లో మొదటి స్థానం సాధించిన నారాయణ విద్యార్థిని

విశాలాంధ్ర-పుంగనూరు: పట్టణంలోని నారాయణ స్కూల్ లో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని ఎస్ సరా ఫాతిమా హాల్ టికెట్ నెంబర్ 23 20119635 శనివారం రోజున రాష్ట్ర వ్యాప్తంగా ప్రకటించిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 600 మార్కులు గాను 587 మార్కులు సాధించి పట్టణంలో మొదటి స్థానంలో నిలవడం జరిగింది నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ విద్యార్థినినీ అభినందించి రానున్న రోజుల్లో పోటీ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించాలని కోరారు విద్యార్థిని మాట్లాడుతూ ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సహాయ సహకారాలతో ఈ మార్కులు సాధించడం జరిగిందని తెలియజేశారు నన్ను ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు.

పోలీసుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్న ప్రభుత్వం:టిడిపి

విశాలాంధ్ర- చిత్తూరు: రాష్ట్ర ప్రభుత్వ తీరుతో పోలీసులు ఆత్మ ధైర్యం దెబ్బతింటుందని టిడిపి నేతలు ఆరోపించారు. ఆదివారం చిత్తూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి నేతలు సప్తగిరి ప్రసాద్, మోహన్ రాజ్ తదితరులు విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రంలో జరిగిన పోలీస్ డిఎస్పి బదిలీలు పూర్తిగా రాజకీయ జోక్యం, పైరవీలతో చేసిన బదిలీలని చెప్పారు. ఈ బదిలీలలో రాజకీయ పలుకుబడి కులబలం ఉన్న అధికారులకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. దీనివల్ల నిజాయితీగా పని చేయాలనుకున్నటువంటి పోలీస్ అధికారుల యొక్క ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయటమే అవుతుందన్నారు. కేవలం 12 రోజుల్లో రెండుసార్లు రాష్ట్రవ్యాప్తంగా డీఎస్పీలను బదిలీలు చేయడం మవిడ్డూరంగా ఉందన్నారు. డిఎస్పీలని అనవసరంగా చీటికిమాటికి బదిలీ చేసి పోలీసు అధికారులు, పోలీసు శాఖ పైన పెత్తనం చెయ్యాలని చూడం విచారించదగ్గ విషయం అన్నారు. ఈ బదిలీలలో ముఖ్యమంత్రి తన సొంత సామాజిక వర్గానికి ప్రాధాన్యత గల పోస్టింగ్స్, పెద్దపీట వేసి, ఎస్సీ ఎస్టీ బీసీ వర్గానికి చెందిన అధికారులకి కనీసం ప్రాధాన్యత లేని పోస్టింగ్స్ ఇవ్వటం చర్చనీయాంశంగా మారిందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో , టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్ ,జిల్లా టిడిపి నాయకుడు సురేష్ కుమార్ లు పాల్గొన్నారు.

ప్రభుత్వమే రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలుచేసి

టమోటా రైతులను ఆదుకోవాలి

కిలోకు మద్దతు ధర రూ 20గా నిర్ణయించాలి - టి.జనార్ధన్,ఎపి రైతు సంఘం ప్రెసిడెంట్

విశాలాంధ్ర పుంగనూరు:రాష్ట్ర ప్రభుత్వం టమోటా రైతులను ఆదుకొని గిట్టుబాటు ధర కల్పించాలని ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు టి.జనార్ధన్ డిమాండ్ చేశారు. ఆదివారం, పుంగనూరు, చౌడేపల్లె మండలాల్లో టమోటా పంటలను పరిశీలించి రైతులతో వారు ఎదుర్కొం టున్న ఇబ్బందులను తెలుసు కొన్నారు. గిట్టుబాటు ధర లేక పంట పొలాల్లో పారబోసిన టమోటాను చూసి వాపోయారు. ప్రభుత్వం కేవలం మార్కెట్ యార్డులలో వ్యాపారుల దయాదాక్షిణ్యాలకే రైతులను వదలి వేయక రైతు భరోసా కేంద్రాల నుండి కూడా కొనుగోలు చేసేందుకు ఉపక్రమించాలని తెలిపారు. ప్రభుత్వమే ధరల స్థిరీకరణ నిధి 3000 కోట్ల నుంచి నిధులు మంజూరు చేసి 20కిలో చొప్పున కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సాగుచేసేందుకు కిలోకు 10ఖర్చు అవుతున్న నేపథ్యంలో స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు 20 గిట్టుబాటు ధర వుండాలని కోరారు. లేనిచో చెరకుకు పట్టిన గతే ఏర్పడే ప్రమాదం వుందని హెచ్చరించారు. టమోటా రైతులను ఆదుకోక పోతే రైతాంగ ఉద్యమాలకు సన్నద్ధం కావాల్సి వస్తుందని పేర్కొన్నారు.అలాగే జిల్లా టమోటా రైతులను ఆదుకొనేందుకు గుజ్జు కర్మాగారాలు జిల్లా పడమటి మండలాల్లో నెలకొల్పాలని కోరారు.

నాడు నేడులో గోల్ మాల్..!!

గ్రానైట్ సరఫరాలో మాయాజాలం

- పన్నుల ఎగవేతే లక్ష్యం - బిల్లుల చెల్లింపుల్లో నిబంధనలు బేఖాతరు - ప్రభుత్వ ఆదాయానికి శఠగోపం

విశాలాంధ్ర- వెదురుకుప్పం: మొదటి దఫా నాడు నేడు అభివృద్ధి పనుల్లో గోల్ మాల్. పాఠశాలలకు వినియోగించిన గ్రానైట్లో మాయా జాలం. బిల్లులు లేకనే డబ్బుల చెల్లింపులు. నిబంధనలు ఉల్లంఘించి ఓచరు ద్వారా డబ్బులు డ్రా చేసి ప్రభుత్వానికి పన్నులు చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి శఠగోపం పెట్టారని ఆ శాఖలో ప్రచారం సాగుతోన్న పరిస్థితి పై విశాలాంధ్ర ప్రత్యేక కథనం. వెదురుకుప్పం మండలంలోని 27 ప్రభుత్వ పాఠశాలల్లో మొదటి విడత నాడు నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి పనులు జరిగాయి. ఈ పనులు జనవరి 2020 లో ప్రారంభమై అక్టోబర్ 2021 నాటికి పనులు పూర్తయ్యాయి. ఈ అభివృద్ధి పనుల్లో భాగంగా గ్రానైట్ వాడకాలు జరిగాయి.ఈ గ్రానైట్ ఊరు పేరు లేని కాంట్రాక్టర్ ద్వారా తెప్పించుకున్నారు.ఈ చెల్లింపులు చేసిన ఓచరు ద్వారా అక్రమాలు వెలుగులోకి వచ్చాయి.ప్రభుత్వ నిబంధనల ప్రకారం 5 వేలు పైబడిన ఖర్చులు ఉంటే ఒరిజినల్ బిల్ ద్వారానే చెక్కు ఇవ్వాల్సివుంది.అయితే ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి సుమారు 50 వేలు వరకు ఓచరు ద్వారా చెల్లింపులు చేశారు.అప్పట్లో పాఠశాలలో తల్లిదండ్రులు కమిటీ,పంచాయితీ రాజ్ ఇంజనీరు,పాఠశాల ప్రధానోపాధ్యాయులకు కలిపి చెక్ పవర్ ఇచ్చారు.కాగా నిబంధనలు ఉల్లంఘించి ఓచరు ద్వారా భారీ మొత్తాన్ని చెక్కు రూపంలో చెల్లించిన క్రమంలో కొందరు ప్రధానోపాధ్యాయులు, ఇంజనీర్లు తమ సంతకాలు కూడా పెట్టకుండా కేవలం పాఠశాల తల్లిదండ్రుల కమిటీ సంతకాలు సీలు వేసి పాస్ చేశారు.గ్రానైట్ కు సంభందించి ఒరిజినల్ బిల్లు లు లేకుండా చెల్లింపులు జరగడం వల్ల ప్రభుత్వానికి జమ కావాల్సిన లక్షల రూపాయలు సెంట్రల్ జీఎస్టీ,స్టేట్ జీఎస్టీ జమ కాకుండా అవినీతికి పాల్పడ్డారని చర్చించుకుంటున్నారు.అన్నీ కూలంకుశంగా అన్ని తెలిసిన శాఖ లో ఉన్న అధికారులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారని ప్రచారంలో ఉంది. మొదటి విడత నాడు నేడు పనులలో భాగం గా గ్రానైట్ సరఫరా లో జిల్లా లో ఓ అధికారి కనుసన్నల్లోనే ఈ అక్రమాలు జరిగాయని ఆ శాఖ అధికారులు చెప్పుకుంటున్నట్లు తెలిసింది.ఈ అక్రమాల ఆరోపణలు ఉన్న చెల్లింపులపై ఆడిట్ కూడా జరిగిపోవడం కొసమెరుపు.వెదురుకుప్పం మండలంతో పాటు జిల్లాలో మరి కొన్ని మండలాల్లో కూడా ఇదే పరిస్థితి కొనసాగినట్లు విద్యాశాఖలో కొందరు చెబుతున్నారు. కాగా ప్రభుత్వానికి లక్షల రూపాయలు పన్నుల ఆదాయం కు గండికొట్టారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఈ అక్రమాలపై సమగ్ర విచారణ చేస్తే నిజ నిజాలు వెలుగు లోకి వస్తాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఇదే విషయమై నాడు నేడు జిల్లా పర్యవేక్షకులు సమగ్ర శిక్ష పిఓ వెంకటరమణా రెడ్డి వివరణ కోరగా మొదటి విడత నాడు నేడు పాఠశాల అభివృద్ధి పనులకు వాడిన గ్రానైట్కు ఒరిజినల్ బిల్లులు లేని మాట వాస్తవమే.జీఎస్టీ లేకుండా కోనుగోలు చేస్తే తక్కువ ధరకు వస్తుందని ధర ఫిక్స్ చేసి తీసుకున్నారు. మా దృష్టిలో కూడా ఉంది.నిబంధనలు ప్రకారం అయితే జీఎస్టీ పరిధి ఉన్న బిల్లు ఉండాల్సిన అవసరం ఉంది. పరిశీలిస్తాం అన్నారు.ఇదే విషయం పై జిల్లా విద్యాశాఖ అధికారి ని సంప్రదించగా నాడు నేడు పనుల్లో గ్రానైట్ బిల్లుపై నాకు పూర్తి అవగాహన లేదన్నారు.సమగ్ర శిక్ష వాళ్ళను సంప్రదించి చెబుతామన్నారు.తర్వాత వివరణ ఇవ్వడానికి సుముఖత చూపలేదు

లోక్అదాలత్ ను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పలమనేరు : ఈనెల 13న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని సీనియర్ సివిల్ ఓ జి ఎస్ జడ్జ్ శ్రీనివాసరావు, రవి,కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జరగబోయే జాతీయ లోక్ అదాలత్ 13-5-2023న ఎక్కువ కేసులను పరిష్కరించాలని పోలీసులను వారి వారి స్టేషన్ పరిధిలో కక్ష దారులతో మాట్లాడి ఎక్కువ కేసులు పరిష్కరించాలని అలాగే న్యాయవాదులందరూ సహకరించాలని కోరారు.మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ పరిధిలో ఉన్న కేసులు మొండి బకాయిలు పెండింగ్ లో ఉన్న కేసులను ఎక్కువగా పరిష్కరించాలన్నారు. కక్ష దారులందరూ ఈ యొక్క జాతీయ లోక్ అదాలత్ నుసద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజీమార్గమే రాజ మార్గము అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి సుధాకర్ పలమనేరు, గంగవరం, బైరెడ్డి పల్లె, వీకోట,తాసిల్దార్,మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, బార్ అసోసియేషన్ మెంబర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

చిన్నారులు సత్ ప్రవర్తన అలవర్చుకోవాలి



విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు:- చిన్నారులు చిన్న వయసు నుంచే సత్ ప్రవర్తన, క్రమశిక్షణ అలవర్చుకోవాలని పాస్టర్ ధనరాజ్ అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు బీసీ కాలనీ చర్చిలో చిన్నారులకు వేసవి బడులు కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు ప్రతిరోజు సత్ ప్రవర్తన క్రమశిక్షణ, పెద్దల పట్ల గౌరవం చూపడం, చదువుకునే పద్ధతిని నేర్పించారు. చిన్నారులకు మానసిక వికాసం కోసం బొమ్మలు గీయడం, ఆటలు నేర్పించడం జరిగింది. చిన్నారులు శారీరకంగా ఉండే విధంగా ప్రతిరోజు పండ్ల రసాలు, పౌష్టికాహారం అందించారు. చర్చిలో ఆదివారం జరిగిన ముగింపు కార్యక్రమంలో పాస్టర్ ధనరాజ్ మాట్లాడుతూ వారం రోజులు నిర్వహించిన ఈ కార్యక్రమంలో వంద మంది చిన్నారులు పాల్గొన్నారని అన్నారు. అనంతరం చిన్నారులకు బహుమతులు అందించారు .ఈ కార్యక్రమంలో పాస్టర్ సోనీ థామస్, కార్యదర్శి సంతోష్ కుమార్, సుశీల, టైటాస్,రీనా, మాజీ ఎంపిటిసి కోదండరామయ్య, చంగల్ రాయులు తదితరులు పాల్గొన్నారు.

మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో క్రికెట్ ప్రీమియం లీగ్

విశాలాంధ్ర- పలమనేరు : మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రతిష్టాత్మకంగా మే 7 నుండి 9 వరకు నిర్వహిస్తున్న మదర్ తెరిసా క్రికెట్ ప్రీమియర్ లీగ్ నందు మొదటి రోజు 32 జట్లు పాల్గొన్నారు తమ సత్తాను చాటుకున్నాయని ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీ కాంత్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, తెలిపారు. అందులో 16 జట్లు రెండవ రౌండ్ కు అర్హత సాధించాయని కోఆర్డినేటర్ కృష్ణారెడ్డి, లోకేష్తెలిపారు.అర్హత పొందిన జట్లు తమ క్రీడా నైపుణ్యతను రెండవ రోజు కూడా ప్రదర్శించి మూడవ రౌండ్ కు అర్హత పొందవలసినదిగా చైర్మన్ సునీల్ సర్టిఫికెట్ ప్రధానోత్సవంలో తెలిపారు. క్రీడాకారులందరూ తమ సమయస్ఫూర్తి పెంపొందించుకొని అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని కరస్పాండెంట్ రవీంద్రబాబు ప్రతి మ్యాచ్ లో ప్రతిభను చాటిన క్రీడాకారులకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును పలమనేరు అర్బన్ సిఐ చంద్రశేఖర్ పవన్ ఎం పవర్ సొల్యూషన్ బహుమతులను వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన క్రీడాకారులకు బహుమతులు సమకూర్చారు

అడిషనల్ క్వాంటం అదే నెల పెన్షన్తో చెల్లించాలి

విశాలాంధ్ర-పలమనేరు: అడిషనల్ క్వాంటం 70,75, 80 సంవత్సరాలకు సంబంధించిన నగదు ప్రయోజనం అదే నెల పెన్షన్ తో కలిపి చెల్లించాలని పలమనేరు ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు మనోహర్ రెడ్డిప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పెన్షనర్ల జన్మదిన తేదీ వారికి చెల్లించిన తేదీలు ప్రభుత్వం వద్ద కమ్యూటేషన్ ఉన్నప్పటికీ సభ్యులకు నెలల తరువాత అడిషనల్ క్వాంటం మంజూరు చేయడం అలాగే కమ్యూ టేషన్ కి కాలం ముగిసింది. ఆపకపోవడం జరుగుతుందని తెలియజేశారు. జీవన్ ప్రమాణ తో పాటు పెన్షనర్లు ఈ కేవైసీ కూడా సకాలంలో చేయించు కున్నారు. అనంతరం సహా అధ్యక్షులు రత్నారెడ్డి మాట్లాడుతూ జీవో నెంబర్ 66 -67 సవరించాలి. డి ఏ ల గురించి తెలియజేశారు. గతంలో ఇచ్చిన జీవో ప్రకారం పి ఆర్ సి బకాయిలు కూడా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం రిటైర్డ్ సంఘం ఉపాధ్యక్షులు గురుమూర్తి మాట్లాడుతూ.. గతంలో కేంద్రంలో మీసేవ కేంద్రంలో చేసిన ఈ కేవైసీ లో చాలామందికి అది పూర్తి కాలేదని వారందరూ ప్రస్తుత సబ్ ట్రెజరీ కార్యాలయంలో తగు సమాచారం వెళ్లి చేయించుకోవాలని సభ్యులకు తెలియజేశారు. అలాగే సుదూర ప్రాంతాలలో ఉన్న సభ్యులకు సదరు విషయం తెలియజేయాలన్నారు. గతంలో ఇచ్చిన జీవోలు అమలకు నోచుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

అల్లూరి సీతారామరాజు 99వ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర- పుంగనూరు:మన్యం వీరుడికి వందనం తెలిపిన పుంగనూరు రాజు క్షత్రియ సేవ సంఘం సభ్యులుభారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి. ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు శ్రీ అల్లూరి సీతారామరాజు.అలాంటి స్వాతంత్ర సమరయోధుని 99 వర్ధంతి సందర్భంగా పుంగనూరు రాజు క్షత్రియ సేవ సంఘం సభ్యులందరు ప్రతి యేడులాగానే నేడు పుంగనూరు రాజు క్షత్రియ సేవ సంఘం కార్యాలయంలో శ్రీ అల్లూరి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజు క్షత్రియ సేవ సంఘం నాయకులు మాట్లాడుతూ దేశభక్తికి, సాహసానికి, ధైర్యానికి ప్రతీక అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో సాయుధ పోరాటం ద్వారా బ్రిటీష్ వారిపై అలుపెరగని పోరాటం చేశారని, స్వాతంత్ర్య ఉద్యమానికి బాసటగా నిలిచారని చెప్పారు. బాల్యం నుంచే అల్లూరి సీతారామరాజు కు సమాజం పట్ల అవగాహన కలిగిగిందనీ, యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అలాగే బ్రిటీష్ వారి వలస పాలనకు, దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు.అలాంటి మహానుభావుని స్మరించుకుని వర్ధంతి కార్యక్రమాన్ని జరుపుకోవడం క్షత్రియులు గా గర్వించదగ్గ విషయమని అన్నారు. కార్యక్రమంలో ఫైర్ ఆఫసర్ సుబ్బరాజు ,తిరుమల రాజు, క్షత్రియ సేవా సంఘం ఉపధ్యక్షులు నవీన్ కుమార్ రాజు,సెక్రటరీ లక్ష్మణ్ రాజు, నారాయణా రాజు, రిపోర్టర్ సతీష్ కుమార్ రాజు,భాస్కర్ రాజు ,మంజునాథ రాజు,శివ,సతీష్ రాజు,సుబ్రమణ్యం రాజు, తరితరులు పాల్గొన్నారు.

మీ ఆదరణ మరువలేనిది

విశాలాంధ్ర - పులిచెర్ల-కల్లూరు:-మీ గ్రామాలకు వచ్చినప్పుడు మీరు చూపిస్తున్న ఆదరణ మరువలేనిదని మీకు అన్ని విధాల అండగా ఉంటానని ప్రముఖ పారిశ్రామికవేత్త రామచంద్ర యాదవ్ అన్నారు .పులిచెర్ల మండలంలో ఆదివారం పర్యటించి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ముందస్తుగా గంటా వారి పల్లెలోని కృష్ణ భగవానుడి ఆలయ కమిటీ సభ్యులతో సమావేశమై ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా రూ లక్ష రూపాయలు కమిటీ సభ్యులకు విరాళంగా అందించారు. అనంతరం కమ్మ పల్లె పంచాయతీ జాండ్రపేట గ్రామం లోని మాజీ సర్పంచ్ సుగుణమ్మ గుండె జబ్బుతో ఆపరేషన్ చేయించుకుని ఇంటిలో ఉన్న ఆమెను పరామర్శించారు. అలాగే నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కృష్ణ భగవానుడి ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు మండలానికి విచ్చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మా అభిమానులైన నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగిందని ఆయన తెలిపారు. ఆయనను యువసేన టీం సభ్యులు గ్రామ ప్రజలు దృశ్యాలువతో సన్మానించి ఆహ్వానించారు.

ఆలరించిన దురోధ్యన వధ

విశాలాంధ్ర - కార్వేటినగరం: మండల పరిధిలోని అమ్మపల్లి వద్ద నిర్వహిస్తున్న ద్రౌపదీ ధర్మరాజుల స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం దుర్యోధన వధ చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి గ్రామ వీధుల్లో అమ్మవారి ఉత్సవ విగ్రహంతో పాటు శ్రీకృష్ణ, భీమ, అర్జున, నకుల, సహదేవ ఉత్సవ మూర్తులను ఊరేగించారు. అనంతరం ఆలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన దుర్యోధన వద్ద గట్టం వద్ద భీముడు దుర్యోధనుడిని గంగమడుగు నుంచి తీసుకొచ్చే గట్టం చూపరులను ఎంతో ఆకట్టుకుంది. అదే విధంగా దుర్యోధునుడు ఆలపించిన పద్యాలు పలువురిని కంట తడిపెట్టించింది. అనంతరం భీముని వేషదారి. దుర్యోధునుడిని వధించడం చూపరులను ఎంతో ఆకట్టుకుంది.-భక్తి శ్రద్దలతో అగ్ని గుండ ప్రవేశం"మహా భారత ఉత్తవాల్లో భాగంగా ఆదివారం రాత్రి ఆలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన అగ్నిగుండ ప్రవేశంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ క్రమంలో భాగంగా అగ్నిగుండ ప్రవేశ భక్తులు పూలమాలలు ధరించి, వేపాకులు చేపట్టి భక్తులు చేసిన గోవిందనామస్మరణాలతో ఆలయ ఆవరణంఎ మారుమోగింది. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఆలయ నిర్వాహకులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

విశాలాంధ్ర - కుప్పం : కుప్పం మున్సిపాలిటీ డీకేపల్లిలో అర్బన్ సి.ఐ టి.శ్రీధర్ నేతృత్వంలో పేకాట స్థావరంపై ఆదివారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న 7 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న 96, 745 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు కుప్పం అర్బన్ సిఐ శ్రీధర్ తెలిపారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో కుప్పం పురపాలక సంఘ పరిధిలోని 11 వ వార్డు కౌన్సిలర్ భర్త వేలు తో సహా పేకాట ఆడుతున్న 7 మందిపై కేసులు నమోదు చేశామన్నారు. కుప్పం మండలంలో ఎక్కడైనా పేకాట ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎస్సై శివకుమార్, అర్బన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పదవ తరగతిలో 71.95శాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లె : బైరెడ్డి పల్లి మండలంలోని పదో తరగతి విద్యార్థులు 71.95శాతం ఉత్తీర్ణత సాధించారు. శనివారం విడుదల అయిన పరీక్ష ఫలితాలలో ఏపీ ఆర్ ఎస్ గురుకుల పాఠశాల లో చదువుతున్న బి. శాలిని 582 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలిచింది. అదేవిధంగా ఏపీ ఆదర్శ పాఠశాలలో చదువుతున్న ఎల్ రోహిత్ 575 మార్కులు సాధించి మండలంలో రెండవ స్థానంలో నిలిచాడు. మూడవ స్థానంలో కడపనత్తం, నెల్లి పట్ల విద్యార్థులు టి వర్షిత , భవ్య శ్రీ 557 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థిని, విద్యార్థులకు ఎంఈఓ సాయి లీల, మరియు ప్రజా ప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి: మండలంలోని దాసార్లపల్లి గ్రామం వద్ద బైరెడ్డిపల్లి పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్న తరుణంలో అనుమానితులుగా టివిఎస్ జూపిటర్లో కర్ణాటక నుండి వస్తున్న వారిని బైరెడ్డిపల్లి పోలీసులు తనిఖీ నిర్వహించగా వారి వద్ద కర్ణాటక మద్యం బయటపడింది. ఇద్దర్ని అదుపులోకి తీసుకుని బైరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్కు తరలించారు. జరిగిన ఘటనపై వివరాలు అడగగా ఓటేరు పాళ్యం గ్రామానికి చెందిన కె.సుబ్రహ్మణ్యం, ఆర్. వాసుదేవరెడ్డిగా గుర్తించి వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపుతామని స్థానిక ఎస్.ఐ వెంకట నరసింహులు తెలిపారు.

గంగమాంబ ఆలయ నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర - కుప్పం : కుప్పం పురపాలక సంఘ పరిధిలోని 25 వ వార్డు లక్ష్మీపురం ఎస్సీ కాలనీలో గంగమ్మ గుడి ఆలయ నిర్మాణ పనులు కొరకు 2 లక్షలా 50 వేల రూపాయలు విరాళంగా గ్రామ పెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా 25 వ వార్డు కౌన్సిలర్ మణి మాట్లాడుతూ గతంలో గంగమాంబ ఆలయ నిర్మాణానికి విరాళం గా రెండున్నర లక్షల రూపాయలు ఇస్తానని గ్రామస్తులకు మాటిచ్చానని, మాట ఇచ్చిన ప్రకారం నేడు విరాళంగా రెండున్నర లక్షల రూపాయలను గ్రామ పెద్దలకు ఇవ్వడం జరిగిందన్నారు. లక్ష్మీపురం గ్రామం తో పాటు 25 వ వార్డు అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. విరాళాన్ని ఆలయ నిర్మాణానికి అందజేసినందుకు గ్రామ పెద్దలు, గ్రామస్తులు కౌన్సిలర్ మణి ని అభినందించారు.

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా

ఈస్ట్ ఎస్ఐ మరియు కానిస్టేబుళ్ళను తక్షణమే సస్పెండ్ చేయాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా పనిచేస్తున్న శ్రీనివాసులు మరియు కానిస్టేబుళ్లను తక్షణమే సస్పెండ్ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం తిరుపతి గాంధీ విగ్రహం సెంటర్లో ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పోలీసుల తీరును నిరసిస్తూ నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టారు . ఈ కార్యక్రమానికి విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి ఎఐటియు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ మాట్లాడుతూ శనివారం ఉదయం ఆటో డ్రైవర్ మధును కొంతమంది టాక్స్ డ్రైవర్లు అన్యాయంగా కొట్టి గాయపరిచిన విషయంపై శనివారం తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడమైనది. ఈరోజు ఉదయం ఎస్సై శ్రీనివాసులు ఫిర్యాదుదారునికి ఫోన్ చేసి మీ కేసును ఎఫ్ఐఆర్ చేయడమైనది తీసుకోమని చెప్పగా మధు తమ్ముడు అయినా రాజశేఖర్ పోలీస్ స్టేషన్ కెళ్ళి ఎఫ్ఐఆర్ తీసుకోవడం జరిగింది. అందులో బలమైన సెక్షన్స్ లేవని మర్యాదపూర్వకంగా వ రాజశేఖర్ ఎస్ఐ శ్రీనివాసులను అడుగగా కోపోద్రిక్తుడైన ఎస్సై శ్రీనివాసులు రాజశేఖర్ ను కొట్టడం జరిగింది. అలాగే లోపలికి తీసుకెళ్లి మరో ఏడు మంది కానిస్టేబుల్లో తీవ్రంగా బెల్టు తీసుకొని కొట్టడంతో అతని సేవకు కూడా రంధ్రం బడి న్యాయమైనది పోలీస్ స్టేషన్లో అడిగిన పాపానికి ఒక డ్రైవర్ను ఈ విధంగా కొట్టడం ఏ చట్టం కింద వస్తుందో సంబంధిత పోలీసులే చెప్పాలని డిమాండ్ చేశారు ప్రజల్ని రక్షించడానికి పోలీస్ స్టేషన్లో పోలీసులు ఉండాలే గాని ఫిర్యాదుదారులను కొట్టడం ఏంటని వారు సూటిగా ప్రశ్నించారు ఈస్ట్ పోలీస్ స్టేషను అన్యాయాలకు అక్రమాలకు నిలయంగా మారిపోతున్నదని ఈ పోలీస్ స్టేషన్ పైన ఎస్పీ గారు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి తగు చర్యలు తీసుకోవాలని రాజశేఖర్ను అన్యాయంగా కొట్టిన ఎస్సై శ్రీనివాసులలో అందుకు సహకరించిన కానిస్టేబుల్ లను తక్షణమే సస్పెండ్ చేసే రాజశేఖర్ కు న్యాయం చేయాలని లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని వారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్. శ్రీరాములు ఏఐటియుసి నగర అధ్యక్షులు కె వై రాజా, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్. శివ, వెంకటేశ్ , ఎపి బాల, సూరి, కృష్ణ, సతీష్, శంకర్, బాల, రమేష్, శేఖర్ పాల్గొన్నారు.

పది ఫలితాల్లో డాక్టర్ కిషోర్స్ రత్నం విజయకేతనం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పదవ తరగతి పరీక్షల్లో శ్రీకాళహస్తి పట్టణంలోని డాక్టర్స్ రత్నం పాఠశాల విద్యార్థుల విజయకేతనం ఎగుర వేశారు. ఈ పాఠశాలకు చెందిన సత్యసాయి శ్రీవాత్సవ్ 580 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచాడు. కె.యశ్వంతి 578మార్కులతో ద్వితీయ స్థానం, ఎం.వెంకటాద్రి 577మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. ఇక 570కి పైగా 7మంది, 560కి పైగా 11మంది, 550కి పైగా 14మంది, 500కి పైగా మార్కులు 27మంది విద్యార్థులు సాధించారు. ఈ పాఠశాల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత పొందారు. ఈ విద్యార్థులను పాఠశాల డైరెక్టరు డాక్టర్ కృష్ణ కిషోర్, వాసంతి, ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, మేనేజరు ఆచారి అభినందించారు.

గులికలు తిని ఇద్దరు యువతుల ఆత్మహత్యాయత్నం

గ్రామ వాలంటీర్ గా పనిచేస్తున్న ఒకరు మృతి- మరో యువతి పరిస్థితి విషమం

విశాలాంధ్ర- నాయుడుపేట : నాయుడుపేట మండల పరిధిలోని తిమ్మాజికండ్రిగ గ్రామసమీపంలోని స్వర్ణముఖి నది వద్ద ఇద్దరు యువతీలు కూల్ డ్రింక్ లో గులికలు కలుపుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఓ యువతి మృతి చెందగా మరో యువతి పరిస్థితి విషంగా ఉంది. పోలీసుల సమాచారం మేరకు ఓజిలి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన ముమ్మడి రజిత(20) సమీప బంధువైన బట్టా యామినిలు స్కూటి నేర్చుకునేందుకు వెళుతున్నామని చెప్పి నాయుడుపేటకు వచ్చారు. వీరికి ఏమి కష్టం వచ్చిందో తెలియదుగానీ స్వర్ణముఖి నదివద్ద వారి వెంట తెచ్చుకున్న గులికలను తిని కొంత సేపటి తరువాత తాము గులికలు సేవించినట్లు యామిని తండ్రి సురేష్ కి ఫోన్ ద్వారా సమాచారం అందించడంతో సురేష్ 108కు సమాచారం అందించి కుటుంబ సభ్యులతో సంఘటనా స్థలానికి చేరుకుని వారిని 108వాహనం ద్వారా నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రజిత ఆసుపత్రి వద్ద చికిత్స పొందుతూ మృతిచెందింది. యామిని పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్య చికిత్సల నిమిత్తం నెల్లూరుకు తరలించారు. పోలీసులు నాయుడుపేట ఆసుపత్రి వద్దకు చేరుకుని పరిశీలిస్తున్నారు. మృతి చెందిన ముమ్మడి రజిత గ్రామంలో వాలంటీర్ గా పనిచేస్తుంది.బట్టా యామిని ఎంబీఏ పూర్తి చేసి ఇంటి వద్ద ఉంటుంది. వీరిద్దరూ వరుసకి అక్క చెల్లెల్లు.ఈసంఘటనపై పలు అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు .

రుచికరమైన అన్నప్రసాదం భక్తులకు అందించాలి

- ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : అన్న ప్రసాదాల్లో నాణ్యత ప్రమాణాలు ఏమాత్రం తగ్గ రాదని, రుచికరమైన అన్న ప్రసాదం భక్తులకు పెట్టాలని శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు సిబ్బందికి సూచించారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలోనీ నిత్యాన్నదానంను శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవాలయం ధర్మకర్తల మండలి అధ్యక్షులు తారక అంజూరు శ్రీనివాసులు ఆదివారం పరిశీలించారు. నిత్య అన్నదాన మండపానికి వెళ్లి అన్న ప్రసాదాలను తనిఖీలు నిర్వహించారు. భక్తులను నాణ్యత ప్రమాణాలపై అడిగి తెలుసుకున్నారు. నిత్య అన్నదానంలో వినియోగిస్తున్న సరుకులు, కూరగాయలను పరిశీలించారు. అక్కడ పనిచేస్తున్న ఉద్యోగ సిబ్బందికి తగు సూచనలు చేశారు.అన్న ప్రసాదాల్లో నాణ్యత ప్రమాణాలు ఏమాత్రం తగ్గ రాదని, రుచికరమైన అన్న ప్రసాదం భక్తులకు పెట్టాలని సూచించారు. అన్నప్రసాదాలు వడ్డన లో తగు జాగ్రత్తలు తీసుకొని ప్రతి భక్తుడు తృప్తికరంగా భోజనం చేసే విధంగా చేయాలని, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ నిత్య అన్నదాన పథకానికి భక్తులు విరివిగా విరాళాలు అందించాలని, తమ జన్మదినాలు ఇతర తమ కుటుంబాల్లో జరిగే సంతోషకరమైన రోజులలో నిత్య అన్నదానంకు విరాళంగా ఇచ్చి భగవంతుని సేవలో అన్నదానంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రోజు 5 నుంచి 7 వేల మందికి భోజనం, రాత్రిపూట 2500 మందికి అన్నప్రసాదాలు వితరణ చేయడం జరుగుతుందని, మరింత నాణ్యమైన అన్నప్రసాదాలు భక్తులకు అందజేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు అన్నదాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షల్లో సాహితీ ప్రతిభ

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి జెడ్పి బాయ్స్ హై స్కూల్లో చదువుతున్న మల్లెంబాకం సాహితి పదో తరగతి పరీక్షలలో 600 మార్కులకు గాను 540 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు సాహితీని హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు ఉపాధ్యాయులు పలువురు అభినందించారు శ్రీకృష్ణ చారిబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెంభాకం ముని కృష్ణారెడ్డి కుమార్తె సాహితీని శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్సీ రష్ హాస్పిటల్ అధినేత డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం ప్రత్యేకంగా అభినందించారు రాబోవు తరగతులలో మరింత ఉత్తమ ప్రతిభలతో ఉత్తీర్ణత సాధించాలని ఆశీర్వదించారు.

బ్రాహ్మణులకు కమ్యూనిటీ హాలు : మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : టిడిపి అధికారంలోకి విశ్వసేవ బ్రాహ్మణ సంఘం వారికి గూడూరు పట్టణంలో కమ్యూనిటీ భవనం నిర్మిస్తామని రాబోయే రోజుల్లో సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు మరెన్నో జరగాలని గూడూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ వెల్లడించారు. ఆదివారం గూడూరు పట్టణంలోని కుమ్మర వీధిలో విశ్వసేవ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ప్రారంభించారు ప్రజలకు మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వసేవ బ్రాహ్మణ సభ్యులందరూ సమిష్టిగా ఉండాలని గతంలో టిడిపి ప్రభుత్వంలో కులాల వారిగా కమ్యూనిటీ భవనాలు నిర్మించామని గుర్తు చేశారు. భవిష్యత్తులో విశ్వబ్రాహ్మణ సేవా సంఘం చేసే సేవా కార్యక్రమాలకు మా వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ నెల్లూరు జిల్లా అధ్యక్షులు రావూరు బ్రహ్మయ్య, గురుబ్రహ్మం, రవికుమార్, ఆదినారాయణ, చందయ్య మురుగేష్, సీనయ్య శ్రీహరి, శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

సత్యవేడు పట్టణంలో గంగజాతరకు ట్రాఫిక్ మళ్లింపు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు పట్టణంలో జరగనున్న జాతర ఉత్సవాలు పురస్కరుచుకుని ఆదివారం నుంచి వాహన రాకపోకలను స్థానిక పోలీసు అధికారులు క్రమబద్ధీకరించారు. ఇందులో భాగంగానే మే 7వ తేదీ నుంచి 14వ తేదీ ఉదయం వరకు ట్రాఫిక్ మళ్లింపు వివిధ మార్గాల్లో ఉంటుందని స్థానిక ఎస్సై పురుషోత్తం పేర్కొన్నారు.సత్యవేడు పట్టణంలో మే 10,11వ తేదీల్లో గంగ జాతర నిర్వహిస్తున్న దృశ్య గంగ ట్రాఫిక్ వలయంలో సత్యవేడు పట్టణం చిక్కుకోకుండా ముందస్తు జాగ్రత్తగా వాహన రాకపోకలను క్రమబద్ధీకరిస్తున్నట్టు ఆయన తెలిపారు.ఈ క్రమంలో సరుకులతో కూడిన భారీ వాహనాలు సత్యవేడు పట్టణంలోకి రావడానికి పూర్తిగా నిషేధిస్తున్నామన్నారు.శ్రీకాళహస్తి నుంచి వచ్చే సరుకు వాహనాలు కదూరు క్రాస్ నుంచి తడమీదుగా చెన్నై వెళ్లాల్సి ఉంది అన్నారు.అలాగే నాగలాపురం నుంచి వచ్చే భారీ వాహనాలు పెరియ పాల్యం మీదుగా హైవేలో కలిసి అటు చెన్నై,ఇటు తడ సూళ్లూరుపేటకు,శ్రీకాళహస్తికి వెళ్లాల్సి ఉన్నట్టు చెప్పారు.అలాగే మార్గంలో వచ్చే బస్సులను కూడా దారి మళ్లిస్తున్నట్టు తెలిపారు. శ్రీకాళహస్తి నుంచి వచ్చే బస్సులు,శ్రీసిటీ బస్సులు,మినీ వ్యాన్లు ప్రధాన రోడ్డు కలిసే బాలికల గురుకుల పాఠశాల వద్ద మళ్లించి తెలుగు గంగ రోడ్డు మీదుగా ఆర్టీసీ బస్టాండ్ చేరుకునేలా చూస్తామన్నారు.అలాగే చెన్నై నుంచి వచ్చే బస్సులను, ఆర్టీసీ బస్టాండ్ నుంచి చెన్నై వెళ్లే బస్సులను పట్టణంలోనే దళితవాడ మీదుగా మళ్లించి ప్రధాన రోడ్డును కలిసేటట్టు చూస్తామన్నారు. దీంతోపాటు దాసుకుప్పము,కదూరు, చెన్నై మార్గంలోనే సరిహద్దు వద్ద పోలీస్ సిబ్బంది ఏర్పాటు చేసి వాహన రాకపోకలపై నిఘా పెడతామన్నారు.తమిళనాడు ఊతుకోట నుంచి భారీ వాహనాలు దాసుకుప్పంలోకి ప్రవేశించకుండా నిలువరించి పెరియపాల్యం వైపు వెళ్ళేటట్టు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అయితే పట్టణ ప్రజలు కూడా వారి వాహనాలను ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేస్తే ఉపేశించే ప్రసక్తే లేదన్నారు.ఈ విషయంలో కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

100 రోజుల 'ఉపాధి'పై నీలినీడలు...!

కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లో కోత - పథకంపై పాలకుల సవతి ప్రేమ

విశాలాంధ్ర-తొట్టంబేడు: గ్రామీణ ప్రాంత పేదలకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలుస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై నీలినీడలు కమ్ముకొంటున్నాయి. బడ్జెట్ కేటాయింపులో కోత విధించడం... కూలీలకు నిధుల విడుదల్లో జాప్యం, పర్యవేక్షణ లోపం, అసంబద్ధ నిబంధనలు వెరసి ఆ పథకం అమలుకు ప్రతిబంధకంగా మారాయి. ముఖ్యంగా రాష్ట్రాలపైనా దాని అమలు భారం మోపాలన్న ప్రతిపాదనలు మరింత ఆందోళన రేకెత్తిస్తున్నాయి. పేదల ఆకలి తీర్చే ఈ పథకంపై పాలకులు సవతి ప్రేమ చూపుతున్నారు. వేసవిలో ఇచ్చే అలవెన్సులకు కూడా మంగళం పాడేశారు. ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మళ్లీ జోరందుకుంటున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఏడాదికి 100 రోజులు ఉపాధి కల్పించడం ద్వారా సామాజిక, ఆహారభద్రతను పెంపొందించాలన్న గొప్ప సంకల్పంతో వామపక్ష పార్టీలు చేపట్టిన ఉద్యమం మూలాన 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రారంభమైన సంగతి తెలిసిందే. పేదల ఆకలి తీర్చుతున్న ఈ పథకాన్ని క్రమంగా నీరుగార్చే ప్రయత్నాలను ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం చేస్తోందన్న విమర్శలు బలంగా ఉన్నాయి. ఉపాధి హామీ పథకం కింద దేశంలో ఆరేళ్లుగా కూలీలకు ఏటా సగటున 50 రోజుల కంటే తక్కువగానే పని దక్కింది. ఈ సమాచారాన్ని ఇటీవల జరిగిన పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వమే వెల్లడించింది. దీనికి తగ్గట్టుగానే ఈ పథకం ఈసురోమంటోంది. నిధుల కేటాయింపుల్లో కోత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అత్యంత ప్రభావిత పథకాల్లో ఒకటిగా ఉపాధి హామీ నిలిచింది. పదిహేడేళ్ల క్రితం అమలులోకి వచ్చిన ఈ పథకం ద్వారా యేటా దాదాపు 16 కోట్ల మందికి పైగా ఉపాధి పొందుతున్నారు. పథకం పరిధి విస్తరించడం వల్ల బడ్జెట్ కేటాయింపులను పెంచాలన్న డిమాండ్లు ప్రతి సంవత్సరం వినిపిస్తున్నాయి. ఈ పథకం అమలు తరువాత గ్రామీణ భారతంలో గణనీయమైన మార్పు వచ్చింది. పరిమితంగానైనా ఉపాధిపై భరోసా ఏర్పడింది. లబ్ధిదారుల్లో 90 శాతానికి పైగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగలు, వెనకబడిన వర్గాల వారు ఉన్నారు. మొదట్లో తవ్వకాలకే పరిమితమైన పనులను క్రమంగా విస్తరించారు. నీటి వనరులు, భూసార, పర్యావరణ పరిరక్షణ, కరువు నివారణ, వరద నియంత్రణ, అడవులు, చెట్ల పెంపకంతో పాటు ఇతర గ్రామీణాభివృద్ధి పనులను పెద్దయెత్తున నిర్వహించారు. కరోనా కష్టకాలంలో గ్రామీణ భారతానికి ఉపాధిహామీ పథకం ఆపద్బాంధవునిలా నిలిచింది. ఎన్డీఏ ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చాక యూపీఏ సర్కారు పథకాల ప్రాధాన్యాలను తగ్గించేసింది. ఇందులో భాగంగానే ఉపాధి హామీ పనులపై కూడా బీజేపీ ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలకు బలం చేకూర్చే విధంగా కేంద్రంలో బీజేపీ సర్కారు వ్యవహరిస్తోంది. పథకంపై 'కేంద్రం' సవతి ప్రేమఉపాధి హామీ పథకంలో నరేంద్రమోదీ ప్రభుత్వం తనదైన ముద్రను చాటేందుకు మార్పులు, చేర్పులు చేపట్టి కొత్తకొత్త నిబంధనలను తెస్తున్నట్లు నిపుణులు విమర్శిస్తున్నారు. నిధుల కొరతకు తోడు ఇతర కారణాల వల్ల ప్రతి సంవత్సరం ఉపాధి కూలీలకు 100 రోజుల పనులను కేంద్రం కల్పించడం లేదు. 2020-21లో సగటున 52రోజులు, 2021- 22లో 50 రోజులు మాత్రమే ఉపాధి కూలీలకు పని దక్కిందని జాతీయ అధికార గణాంకాలు చెబుతున్నాయి. ఉదాహరణకు తిరుపతి జిల్లాలో సుమారు 2.80లక్షలకు పైగా జాబ్ కార్డులు కలిగిన కుటుంబాలున్నాయి. వీరిలో 50శాతం కుటుంబాలు కూడా 50 రోజుల పని దినాలు పూర్తి చేసుకోని పరిస్థితి. శ్రీకాళహస్తి డ్వామా క్లస్టర్ లో 61 వేలకు పైగా జాబ్ కార్డులు ఉన్నాయి. వీటిలో 50 వేలకు పైగా కార్డులు యాక్టివ్ లో ఉన్నాయి. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 40 వేలకు పైగా కుటుంబాలు ఉపాధి పనులకు వెళ్లగా కేవలం 4 వేల కుటుంబాలు మాత్రమే వంద రోజులు పూర్తి చేసుకోవడం గమనార్హం.బిల్లుల చెల్లింపుల్లో జాప్యం ఉపాధి పథకానికి బడ్జెట్ కేటాయించడంలో, కూలీలకు బిల్లులు చెల్లించడంలో తీవ్ర జాప్యం నెలకొంటోంది. కేంద్రం సరైన శ్రద్ధ చూపకపోవడం వల్ల రాష్ట్రానికో తీరుగా చెల్లింపులు జరుగుతున్నాయి. జాతీయ మొబైల్ పర్యవేక్షక వ్యవస్థ (ఎన్ఎంఎంఎస్) కింద రోజువారీగా కూలీల వివరాలను నమోదు చేయాల్సి ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ ఇంటర్నెట్ సేవలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. దీంతో కూలీల నమోదులో సమస్యలు తలెత్తుతున్నాయి. మరోవైపు చెల్లింపుల కోసం జాబ్ కార్డుకు ఆధార్, బ్యాంకు ఖాతాలను అనుసంధానం చేయాలన్న నిబంధన తెచ్చారు. చాలామంది ఆధార్ కార్డుల్లో తప్పులు దొర్లడం, బ్యాంకు ఖాతాలు లేకపోవడం వంటి కారణాలతో చెల్లింపులు జరగడం లేదు. కేంద్రం 2022-23 బడ్జెట్లో ఉపాధి హామీ పథకానికి రూ. 73 వేల కోట్లను కేటాయించింది. సవరించిన అంచనాల్లో అది రూ. 89 వేల కోట్లను దాటింది. అంతకు ముందు బడ్జెట్లో రూ.73 వేల కోట్లు ప్రత్యేకించారు. ఇటీవలి పద్దులో మాత్రం నిరుటితో పోలిస్తే నిధులను భారీగా తెగ్గోసి రూ.60 వేల కోట్లే కేటాయించారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా పేర్లు నమోదు చేసుకున్న కూలీలకు సరిగ్గా పనులు దొరకని పరిస్థితి నెలకొంది. నిధులకు కత్తెర వేయడం వల్ల మరింత మంది ఉపాధిని కోల్పోయే ప్రమాదం ఉంది. మరోవైపు పనుల నిర్ధారణ విధానంలోనూ కేంద్రం వైఖరి అసంబద్ధంగా ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి గిరిరాజ్ సింగ్ చేసిన ప్రకటన పిడుగుపాటులా పరిణమించింది. పథకం నిధులను 60శాతం కేంద్రం ఇస్తూ... రాష్ట్రాలు మరో 40శాతం భరించాలనే ప్రతిపాదనను ఆయన తెరమీదకు తెచ్చారు. తద్వారా పథకం అమలులో అవినీతిని కట్టడిచేయడానికి రాష్ట్రాలు కృషి చేస్తాయని ఆయన విశ్లేషించారు. వాస్తవానికి కేంద్రం, రాష్ట్రాల ఉమ్మడి పథకాలు సరిగ్గా అమలు కావడం లేదు. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ పాలిత రాష్ట్రాలకు ప్రాధాన్యం దక్కుతూ మిగిలినవి నిర్లక్ష్యానికి గురవుతున్నాయన్నవిమర్శలు సైతం ఉన్నాయి. మరోవైపు కేంద్రం నిధులు ఇచ్చినా కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు సకాలంలో తమ వాటా జమచేయడంలేదు. ఫలితంగా ఆయా పథకాలు సక్రమంగా అమలుకు నోచుకోవడం లేదు. అందువలన ఉపాధి హామీ పథకాన్ని కేంద్రమే పూర్తిగా, సమర్థంగా అమలు చేయాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి.150 పని దినాలు కల్పించాలి: వెంకటయ్య, ఉపాధి కూలీ గతంలో ఉపాధి పనులు చేతి నిండా ఉండేవి. గత పదేళ్లుగా కూలీలకు పనులు తగ్గి పోయాయి. ఏడాదికి 50 పని దినాలు చేస్తే గొప్పేననుకోవాలి. బీజేపీ అధికారంలోకి వచ్చాక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు బాగా తగ్గిపోయాయి. యువత ఉపాధి కోసం ఉపాధి హామీ పథకాన్ని ఎంచుకుంటోంది. ఈ క్రమంలో దానికీ గండి కొట్టాలని చూడటం దుర్మార్గం. కనీసం కుటుంబానికి 150 పని దినాలు కల్పించాలి.

నాణ్యమైన విద్యుత్ సరఫరానే లక్ష్యం:ఎంపీ గురుమూర్తి

విశాలాంధ్ర-తిరుపతి: వ్యవసాయ శాఖా మాత్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి స్వగ్రామమైన తిరుపతి పార్లమెంట్ పరిధిలోని సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరు మండలం తోడేరు గ్రామంలో 33/11 కె.వి విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభోత్సవంలో స్థానిక శాసనసభ్యులు, వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డితో కలిసి తిరుపతి ఎంపీ గురుమూర్తి పాల్గొన్నారు. మాట్లాడుతూ నాణ్యమైన విద్యుత్ అందించాలనే లక్ష్యంతో నిర్మింపబడ్డ ఈ విద్యుత్ ఉపకేంద్రం వలన ఫీడర్లపై భారం తగ్గి లో ఓల్టేజి సమస్య తోపాటుగా సరఫరా పరంగా ఉన్న అన్ని ఇబ్బందులు తొలగిపోతాయాని ఆయన అన్నారు. ఈ కార్యక్రంలో ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, నెల్లూరు డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, విద్యుత్ శాఖధికారులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - తిరుపతి : ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయం తిరుపతి నందు (నేటి నుండి అనగా) మే 8, 2023 సోమవారం నుండి ఉచిత వేసవి శిక్షణ శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులు పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయ అధికారి సూర్య నారాయణ మూర్తి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమము 40 రోజులపాటు మే 8, 2023 నుండి జూన్ 11,2023 వరకు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని అందులో నిర్వహించే కార్యక్రమాల వివరాలు తెలిపారు. ఉదయం 8 గంటల నుండి 8:30 గంటల వరకు కథలు వినడం. 8.30 గంటల నుండి 10 గంటల వరకు నచ్చిన పుస్తకాలు చదవడం వుయ్ లవ్ రీడింగ్ (పుస్తక పఠనాన్ని ప్రేమించడం) కార్యక్రమాలు నిర్వహించడం10 గంటలనుండి 10.10 నిమిషముల వరకు విరామం 10.10 నిమిషముల నుండి పదిన్నర గంటల వరకు కథలు చెప్పడం మరియు చెప్పిన మరియు వినిన కథలపై విషయ విశ్లేషణ కార్యక్రమం. 10:30 గంటల నుండి 11 గంటల వరకు కథలు చెప్పడం 11 గంటల నుండి 12 గంటల వరకు స్పోకెన్ ఇంగ్లీష్/ చిత్రలేఖనం /పెయింటింగ్ /తదితర పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఇలాంటి మంచి సదవకాశాన్ని బడికెళ్లే పిల్లలు ఈ వేసవి సెలవులలో సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని వివరాలకు 9000237312 /8317651455 నంబర్లను సంప్రదించగలరని గ్రంథాలయ అధికారి, తిరుపతి వారు ఆ ప్రకటనలో తెలిపారు.

గడప గడపకి పర్యటించిన వినుత కోటా

అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తానని హామి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : నో మై కాన్స్టిట్యూయెన్సీ కార్యక్రమంలో భాగంగా 50 వ రోజు ఆదివారం శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీలోని వినాయక స్ట్రీట్, మెయిన్ స్ట్రీట్ లో పర్యటించి గడప గడపకి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. డ్రైనేజ్ కాలువలు పునర్నిర్మాణం చేస్తామన్న అధికార పార్టీ పట్టించుకోలేదని, కాలువలు పై కప్పు లేక వ్యర్థ నీరు దుర్వాసన ఇబ్బందికరంగా ఉందని, మునిసిపల్ సిబ్బంది క్లీనింగ్ పనులు రోజువారీ చెయ్యడం లేదని, తద్వారా దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నట్టు ప్రజలు వినుత దృష్టికి తీసుకొచ్చారు. తప్పకుండా అన్ని సమస్యలు మునిసిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేలా చేస్తామని నగర ప్రజలకు ఆమె మాట ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ని ఆశీర్వదించాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని వినుత ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల అధ్యక్షులు కిరణ్ కుమార్, నాయకులు బాలాజీ, నితీష్ కుమార్, సురేంద్ర , తులసీ రామ్, జనసైనికులు ఉదయ్, ముని తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటికి వెండి కిరీటం బహూకరణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో వెలసిన శ్రీకాళహస్తీశ్వరస్వామికి తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.శ్రీసుధ ఆదివారం వెండి కిరీటం బహూకరించారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈ విరాళం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేశారు. కాగా శ్రీకాళహస్తీశ్వరస్వామి దర్శనార్థం విచ్చేసిన జస్టిస్ శ్రీసుధ, కుటుంబ సభ్యులకు ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం, తనిఖీదారు సుదర్శన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ సీఆర్. రెడ్డి సంతాప సభ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని షిరిడీ సాయిబాబా మందిర నిర్మాణ ప్రదాత డాక్టర్ సీఆర్. రెడ్డి సంతాప సభ బాబా మందిర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కమిటీ సభ్యులు డాక్టర్ సిఆర్. రెడ్డి కుమార్తె డాక్టర్ రోహిణి, అల్లుడు జనార్ధన్ రెడ్డి సిఆర్. రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిఆర్. రెడ్డి కుమార్తె డాక్టర్ రోహిణి మాట్లాడుతూ డాక్టర్ సిఆర్ రెడ్డి పరిపూర్ణమైన జీవితం చివరి దశలో కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా గడిపారని ఎంతో నిబద్ధతగా వైద్య వృత్తిలో ఎలా ఉండాలో మాకు నేర్పించారని అన్నారు ఆయన స్ఫూర్తితో సమాజంలో పేద ప్రజలకు మా వంతు సహాయం ఎప్పుడూ అందిస్తామని తెలిపారు. కమిటి సభ్యులు సిఆర్. రెడ్డితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకంటి రామ్మోహన్ రావు, పివి కృష్ణయ్య, కోటి, శ్రీధర్ పాల్గొన్నారు.

ఘనంగా మేడే సాంస్కృతికోత్సవాలు

విశాలాంధ్ర - తిరుపతి : మేడే వారోత్సవాల్లో భాగంగా ఆదివారం స్థానిక యశోదనగర్‌లోని వేమన విజ్ఞానకేంద్రంలో మేడే సాంస్కృతికోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డా.రమేష్‌నాథ్ లింగుట్ల, స్విమ్స్ వైద్యులు డశా?మునస్వామి, తిరుపతి బాలోత్సవం గౌరవాధ్యక్షుడు టెంకాయల దామోదరం, టిటిడి డిప్యూటీ ఇఓ ఎ.ఆనందరాజు, ఎల్ఐసి యూనియన్ నాయకుడు వై.కృష్ణకుమార్, వేమన విజ్ఞానకేంద్రం కార్యదర్శి ఎం. నాగార్జున ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. నద్ది నారాయణ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎస్వీ సంగీత,నృత్య కళాశాల, వివిధ పాఠశాలలకు చెందిన చిన్నారులు ఆలపించిన పలు గీతాలు, నాట్యప్రదర్శనలు, శ్రామిక గీతాలాపనలు, ప్రజానాట్యమండలి సభ్యులు ఆలపించిన పలు విప్లవగీతాలు ఆహూతులనుఎంతగానో ఆకట్టుకున్నాయి. వేమన విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో చిన్నారులకు సర్టిఫికేట్లు, జ్ఞాపికలను అందజేసి అభినందించారు. చిన్నారుల్లో సాంస్కృతిక కళల పట్ల అవగాహన పెంపొందించడానికి ఈ వారోత్సవాలు ఎంతగానో దోహదపడ్డాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఓ.వి. రమణ, దా కడివేటి మునిరత్నం, డాఆమూరి సుబ్రహ్మణ్యం, మునిలక్ష్మి, రెడ్డెప్ప, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు 8. సుబ్రహ్మణ్యం, ఎం.గంగులప్ప, సిఐటియు నాయకులు గండికోట నాగవెంకటేష్, వేణు, బుజ్జి, సుబ్రహ్మణ్యం, డివైఎఫ్ఐ నాయకులు జయచంద్ర, ఎప్రజానాట్య మండలి సభ్యులు సెల్వరాజ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో డకిన్ కంపెనీ ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ప్రాంగణంలో శ్రీసిటీ డకిన్ కంపెనీ ప్రతినిధులు డైరెక్ట్ ప్లేస్మెంట్ ఇంట ర్వ్యూలను ఆదివారం నిర్వహించారు. డకిన్ కంపెనీ ప్రతినిధులు కృష్ణవేణి, గురుబాలాజీ,శివ తదితరుల బృందం ఉదయం ఇంటర్వ్యూ చేయడం జరిగింది.ఇంటర్వ్యూలకు ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో చదువుకున్న ఎలక్ట్రికల్, మెకానికల్,ఎలక్ట్రానిక్స్ తదితర డిప్లమో కోర్సులు పూర్తిచేసిన 30 మంది హాజరైనట్టు ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల శిక్షణ,ఉపాధి అధికారి ప్రకాష్ నారాయణ చెప్పారు.ఇందులో పదిమంది అభ్యర్థులు ఎంపికైనట్టు ఆయన పేర్కొన్నారు. పర్మినెంట్ ఉద్యోగులుగా ఎంపికైన వీరికి కంపెనీలో నిర్దేశిత కాలపరిమితితో శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం విధుల్లో చేరుతారన్నారు.

వీలునామా పోయినది

తిరుపతి జిల్లా గూడూరు పట్టణం వాలయానంద పురం, డోర్ నెంబర్ 15/254 లో నివాసం ఉంటున్న దోమటి కస్తూరి W/o దోమటి కృష్ణారావు అను నేను వాలయానందపురం నుండి పాత బస్టాండుకు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఒరిజినల్ రిజిస్టర్ వీలునామా పోయినది. నా వీలునామా నెంబరు : 79/BKIII/ 2006. ఎవరికైనా దొరికిన యెడల కింది ఫోన్ నెంబరుకు ఫోన్ చేయవలసినదిగా మనవి. **ఫోన్ నెంబర్ : 9959585750**